కష్ట కాలంలో 'కాపు' కాసిన మానవత్వం




PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

మతీన్ అండ్ ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 171 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- బుధవారం 17 జూన్ 2026




# ఫ్రాన్స్‌లో జీ-7 సదస్సు..
# పీఎం మోడీ హాజరు

**హైదరాబాద్,జూన్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** ఫ్రాన్స్ వేదికగా 52వ శిఖరాగ్ర జీ7 సదస్సు జరుగుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఆహ్వానం మేరకు పీఎం మోడీ సదురు సదస్సుకు హాజరైయ్యారు. ఆ తర్వాత ఎవియాన్-లెస్-బైన్స్ సరస్సు తీర ప్రాంతంలో పలువురు ప్రపంచ నాయకులతో కలిసి ప్రధాని మోడీ ఫొటోలు దిగారు. ప్రధాని మోడీతో పాటు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోని, ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫత్తా ఎల్-సిసి, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, జర్మన్ ఛాన్సలర్ ఫ్రెడ్రిక్ మెర్జ్, యూకే ప్రధానమంత్రి కీర్ స్టార్మర్, కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ, జపాన్ ప్రధానమంత్రి సనాయే టకైచి, యూరోపియన్ కమిషన్ అధ్యక్షుడు ఉర్సులా వాన్ డెర్ లేయెన్, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డా సిల్వా వంటి కీలక ప్రపంచ నాయకులు ఉన్నారు. జీ7 శిఖరాగ్ర సమావేశానికి భారతదేశం 13వ సారి ఈ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనగా, ప్రధానమంత్రి వరుసగా ఏడో ఈ ప్రపంచ వేదికపై పాల్గొంటున్నారు.

# సన్నరకం వరి విత్తనాలు
# సిద్ధం చేయండి

## - రైతు వేదికల వద్ద అందుబాటులో ఉంచండి

**సన్నవడ్లు పండించే రైతుల డేటా సేకరించండి**
**వ్యవసాయంలో కూడా ఎఐ, టెక్నాలజీ వినయోగం పెరగాలి**
**వ్యవసాయ వర్సిటీ నోడల్ ఏజెన్సీగా సాంకేతిక సహకారం**
**వ్యవసాయరంగంపై ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్ సూచన**





**హైదరాబాద్,జూన్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** ధాన్యం దిగుబడిపైన వ్యవసాయ శాఖకు సంపూర్ణ అవగాహన ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. నిర్దేశించిన వరిరకాల విత్తనాలను రైతు వేదికలో అందుబాటులో ఉంచాలని మార్గనిర్దేశం చేశారు. సన్నవడ్లు పండించే రైతుల డేటా సేకరించాలని ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో వ్యవసాయ శాఖపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులకు పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. మిగతా2లో...




# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి
# కట్టుబడి ఉంది

**- వాజ్‌పేయ్ పార్కులో స్వచ్ఛభారత్‌లో కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి**

# చిన్న కాంట్రాక్టర్లకు
# 'ప్రజా ప్రభుత్వం' అండ

## - దశలవారీగా పెండింగ్ బిల్లులు క్లియర్ చేస్తాం:ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్,జూన్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలోని చిన్న సివిల్ కాంట్రాక్టర్ల సమస్యల పట్ల ప్రజా ప్రభుత్వం అత్యంత మానవీయ కోణంలో స్పందిస్తోందని, వారికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మంగళవారం ప్రజాభవన్ లో బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు, సివిల్ కాంట్రాక్టర్లు డిప్యూటీ సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. తమకు రావాల్సిన పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని

మిగతా2లో...

# బిజెపికి లబ్ది చేకూర్చేలా
# సర్ ప్రక్రియ

**● కేంద్రానికి తొత్తుగా మారిన ఎన్నికల సంఘం ● బెంగాల్లో 92 లక్షల ఓట్ల తొలగింపే నిదర్శనం ● బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశంలో పిసిసి చీఫ్ విమర్శలు**



**సంగారెడ్డి,జూన్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** కేవలం బిజెపికి లాభం చేకూర్చేలా సర్ ప్రక్రియ సాగుతోందని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మతతత్వ పార్టీలకు ప్రయోజనం చేకూరేలా ఎస్ఐఆర్ పక్రియ నిర్వహించే కుట్ర జరుగుతుందని విమర్శించారు. మంగళవారం సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మిగతా2లో...

# కేసీఆర్ హయాంలో స్కీంలు..
# కాంగ్రెస్‌లో స్కామ్‌లు


**- కరోనాలో కూడా కెసిఆర్ రైతుబంధు ఏనాడూ ఆపలేదు**
**- రేవంత్ ముమ్మాటికీ ఎగవేతల రేవంత్ అంటాను**
**- కేసులు పెట్టినా భయపడేది లేదన్న హరీష్ రావు**



**కరీంనగర్,జూన్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక కేసీఆర్ హయాంలో స్కీంలు చేపడితే కాంగ్రెస్ పాలనలో రేవంత్ సర్కారు స్కాంలకు పాల్పడుతుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. ఎగవేతల రేవంత్ అంటే తనపై తిమ్మాపూర్ స్టేషన్ లో కేసు పెట్టినారని, ఇటీవల నోటీసులు ఇచ్చారని, ఆయన ఎగవేతల రేవంత్ అని మరోసారి అన్నారు. రైతు బంధు రూ.19వేల కోట్లు ఎగబెట్టారని అన్నారు. కేసీఆర్ హాయాంలో కరోనా లాంటి క్లిష్ట పరిస్థితుల్లో సైతం ఏనాడు మిగతా2లో...

# హర్మూజ్ ఇక టోల్ ఫ్రీ
# ఏరియా

**- నౌకలు స్వేచ్ఛగా వెళ్లేందుకు అనుమతి**
**- శుక్రవారం నాటికి పూర్తిగా తెరుచుకుంటుంది**
**- ఇరాన్‌పై కుదిరిన ఒప్పందాన్ని త్వరలో వెల్లడిస్తా..**
**- జి 7 సదస్సులో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక ప్రకటన**



**ప్యారిస్,జూన్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** ఫ్రాన్స్‌లో జీ 7 సదస్సు వేదికగా అధ్యక్షుడు ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. హార్ముజ్ శాశ్వతంగా టోల్ రహితంగా ఉంటుందని వెల్లడించారు. సమ్మిట్‌ను ఉద్దేశించి ట్రంప్ ప్రసంగం చేశారు. ఇరాన్‌తో కుదిరిన శాంతి ఒప్పందంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ ఇంధన రవాణాకు అత్యంత కీలకమైన హార్ముజ్ జలసంధి శుక్రవారం నాటికి పూర్తిగా తెరుచుకుంటుందని.. ఇకపై అది శాశ్వతంగా టోల్ ఫ్రీగా అందుబాటులో ఉంటుందని ప్రకటించారు. అలాగే ఇరాన్‌తో కుదిరిన అవగాహన ఒప్పందం పూర్తి వివరాలను త్వరలో వెల్లడిస్తానని.. దీనిపై ప్రత్యేకంగా మీడియా సమావేశం కూడా నిర్వహిస్తానని

మిగతా2లో...

# తెలంగాణ అభివృద్ధిపై మావరి
# పాఠాలు అవసరం లేదు

**తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధి పట్ల మా చిత్తశుద్ధి మాకుంది**
**హైదరాబాద్ మెట్రోకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం**
**తాము అడ్డుకుంటే ప్రాజెక్టులు ఎక్కడా ఆగవు**
**అన్ని విధాలుగా అనేక కార్యక్రమాలు చేపట్టాం**
**రేవంత్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించన కిషన్ రెడ్డి**




# అన్నలు లేరని అలుసు
# తీసుకుంటే ఖబర్దార్

**ఇప్పుడు వారంతా మా పార్టీలోనే ఉన్నారు**

**సింగరేణిలో అక్రమాలను నిలదీస్తూనే ఉంటాం**

**బొగ్గుబాయి బాటలో కవిత వెల్లడి**



# సన్నరకం వరి విత్తనాలు సిద్ధం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

బోనస్ ఇచ్చే 7 రకాల సన్న వడ్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. 7 రకాల సన్న వడ్లను సబ్సిడీపైన ఇవ్వాలని మార్గనిర్దేశర చేశారు. భద్రాద్రి కొత్తగూడం దమ్మపేట మండలంలో ప్రారంభించిన పైలెట్ ప్రాజెక్ట్‌ను మరింతగా వినియోగించుకోవాలని సూచించారు.వ్యవసాయ శాఖలో సాంకేతికతను మరింతగా పెంచుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఏఐని మరింతగా వినియోగించాలని నిర్దేశిరచారు. అగ్రికల్చర్ యూనివర్సిటీని నోడల్ ఏజెన్సీగా పెట్టుకొని సాంకేతికతను పెంచుకోవాలని సూచించారు. సీడ్స్ నుంచి కొనుగోలు వరకు వ్యవసాయ శాఖ, సివిల్ సప్లయిస్, అగ్రికల్చర్ యూనివర్సిటీ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మార్క్‌ఫెడ్ నష్టాలను తగ్గించుకునే ప్రయత్నాలు చేయాలని పేర్కొన్నారు. ఆయిల్ ఫెడ్‌ను బలోపేతం చేసుకోవాలని తెలిపారు. అన్ని వ్యవసాయ మందులకు సంబంధించి ఓ యాప్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. యాప్ ద్వారా బుక్ చేసుకునే యూరియాను రైతు వేదిక ద్వారా పంపిణీ చేయాలని అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్‌కు యూరియా పంపిణీ బాధ్యతను అప్పగించాలని ఆదేశించారు. యూరియా, ఇతర ఎరువుల కేటాయింపులపై ఎప్పటికప్పుడూ కేంద్రప్రభుత్వానికి లేఖలు రాయాలని ఆదేశించారు. రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉత్పత్తి అయిన ఎరువులు మొత్తం తెలంగాణకే ఇచ్చేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఎరువుల పరిస్థితిపైన అన్ని పార్టీల ఎంపీలతో ఓ సమావేశం నిర్వహించి పరిస్థితిని వివరించాలని సీఎం పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# చిన్న కాంట్రాక్టర్లకు 'ప్రజా ప్రభుత్వం' అండ

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేయగా, ఉపముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. చిన్న కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకునే ఆర్థిక శాఖ ప్రతినెలా నిరంతరాయంగా బిల్లులను చెల్లిస్తోందని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క వారికి గుర్తుచేశారు. పెండింగ్ బకాయిల క్లియరెన్స్ కోసం ప్రభుత్వం ఒక స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తోందని ఆయన వివరించారు. రాష్ట్రంలో చిన్న కాంట్రాక్టర్లకు దశలవారీగా పెండింగ్ బిల్లులన్నింటినీ పూర్తిగా చెల్లించి చిన్న కాంట్రాక్టర్లను ఆదుకుంటామని డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. అంతకుముందు మధ్యాహ్నం కాంట్రాక్టర్ల ప్రతినిధులు రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో చర్చలు జరిపారు. అనంతరం ప్రజాభవన్‌కు చేరుకుని, మంత్రి కోమటిరెడ్డితో జరిగిన చర్చల సారాంశాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వివరించారు.పెండింగ్ బిల్లుల చెల్లింపులపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇచ్చిన సానుకూల హామీతో తాము ఎంతో సంతృప్తి చెందామని, ఈ నెల 18న చేపట్టదలచిన 'చలో హైదరాబాద్' కార్యక్రమాన్ని వాయిదా వేసుకుంటున్నట్లు బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర చైర్మన్ రవీందర్ రెడ్డి ప్రకటించారు. తమ సమస్యల పరిష్కారానికి సానుకూలంగా అండగా నిలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, ఆర్అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలకు అసోసియేషన్ తరఫున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు వి. సత్యమూర్తి, మాజీ జాతీయ అధ్యక్షులు ఎస్.ఎన్. రెడ్డి, మాజీ ఉపాధ్యక్షులు డి.వి. ఎన్. రెడ్డి, సుగుణాకర్ రావు, భాస్కర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, ప్రభాకర్, శ్యామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపికి లబ్ది చేకూర్చేలా సర్ ప్రక్రియ

(మొదటి పేజీ తరువాయి)

ఎస్ఐఆర్‌పై బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్‌లో ఎస్ఐఆర్ పేరుతో 92 లక్షల ఓట్లను అక్రమంగా తొలగించారని వివరించారు. ఈ పక్రియలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జగ్గారెడ్డితోపాటు తన ఓటు గల్లంతు అయినా ఆశ్చర్య పోనక్కర్లేదని వ్యంగ్యంగా అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్ అని ,అలాంటి దేశంలో కేంద్ర ఎన్నికల సంఘం బీజేపీకి తొత్తుగా మారిందని ఆరోపించారు. 2002లో ఎస్ఐఆర్ పక్రియ పారదర్శకంగా జరిగిందని.. కానీ ప్రస్తుతం వారికి ఓట్లు పడవనుకుంటే వాటిని తొలగిస్తుందన్నారు. తమ ఓట్లు క్షేమంగా ఉండాలంటే బీఎల్ఏ కీలకంగా పని చేయాల్సి ఉంటుందని చెప్పారు. రాజకీయాల్లో తనకు దామోదర రాజనర్సింహ ఓనమాలు నేర్పించారని గుర్తు చేసుకున్నారు. ఈ దేశంలో అతికొద్దిమంది నిజాయితీ పరుల్లో మీనాక్షి నటరాజన్ ఒకరని పేర్కొన్నారు. అకారణంతోనే ఆమె రాజ్యసభ నామినేషన్ పత్రాన్ని తిరస్కరించారని తెలిపారు. బీజేపీ వాళ్లకి కనికరం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరంతరం అధికారంలో ఉండి చక్రవర్తుల్లా ఉండాలని బీజేపీ నేతలు అనుకుంటున్నారని వ్యాఖ్యానించారు. మీ కంటే పెద్ద చక్రవర్తులే నేలమట్టం అయ్యారు.. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షాలు ఎంత..? అని ప్రశ్నించారు. అధికారం శాశ్వతం అనుకుంటే.. వారు మూర్ఖులే అవుతారన్నారు.

దేవుళ్లకు ఎవరు వ్యతిరేకం కాదు.. కానీ దేవుడి పేరు చెప్పనిదే బీజేపీ వాళ్లకు ఓట్లు పడవన్నారు. ఏడాదిలో చాలాసార్లు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పూజలు నిర్వహిస్తారని.. కానీ దేవుళ్ల పేరుతో తాము ఓట్లు అడిగమన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని.. ఉన్న ఉద్యోగాలను తీసేస్తున్నారంటూ కేంద్రంపై టీపీసీసీ చీఫ్ నిప్పులు చెరిగారు. ఇకపోతే జనసేన పార్టీ అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెనుక బీజేపీ ఉందని టీపీసీసీ చీఫ్ విమర్శించారు. కమలం పార్టీ ఆడించినట్టే.. ఆయన ఆడుతున్నారని ఆరోపించారు. మీ సానుభూతి తమకేం అవసరం లేదని పవన్‌కు స్పష్టం చేశారు. మీ కుట్రలు ప్రజలు గమనిస్తున్నారని పవన్‌కు సూచించారు. తెలంగాణ వచ్చినప్పుడు 10 రోజులు అన్నం తినలేదని పవన్ వ్యాఖ్యలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ 12 ఏళ్లలో తెలంగాణకు ఏం చేశారో చిట్టా ఇవ్వాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు ఆయన కౌంటర్ ఇచ్చారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి ఇంకా నిధులు రావాల్సి ఉందన్నారు. విభజన హామీలను ఇప్పటి వరకు నెరవేర్చలేదంటూ కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు మీరు సబర్మతి కట్టుకో వచ్చు.. తాము మూసి ప్రక్షాళన చేస్తామంటే నిధులు ఇవ్వరని అసహనం వ్యక్తం చేశారు. వీటికి సమాధానం చెప్పాలంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి స్పష్టం చేశారు. ఓ వైపు బీజేపీ, మరో వైపు బీఆర్ఎస్ పార్టీలు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నారని పేర్కొన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ, టీజీఐఐసీ చీఫ్ నిర్మలా జగ్గారెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొన్నారు.

# కేసీఆర్ హయాంలో స్కీంలు..కాంగ్రెస్‌లో స్కామ్‌లు

(మొదటి పేజీ తరువాయి)

ఆపలేదని గుర్తు చేశారు. కరీంనగర్ జిల్లా అల్గునూర్ లో మానకొండూర్ నియోజకవర్గ స్థాయి డిజిటల్ సభ్యత్వ నమోదు తో పాటు సర్ పై విస్తృత స్థాయి సన్నాహక సమావేశం మంగళవారం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన హరీష్ రావుకు అల్గునూర్ లో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ మేనిఫెస్టోలో చెప్పని కేసీఆర్ ప్రభుత్వంలో రైతు బంధు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మి లాంటి స్కీంలను కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తే సివిల్ సప్లైలో, సింగరేణిలో, హామ్ రోడ్లలో, పిల్లలకు అన్నం పెట్టే గుడ్లలో, బట్టలలో స్కాంలు రేవంత్ సర్కాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఉపాధి కూలీలకు రూ.12వేలు ఇవ్వడం లేదని, మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న రేవంత్ కుటుంబం కోటీశ్వరులు అవుతున్నారని విమర్శించారు. జిల్లాకు చెందిన బీసీ, ఎస్సీ సంక్షేమ మంత్రులకు తెలియకుండా స్కాంలు జరుగుతున్నాయని, జిల్లా పరువు పోతుందని, రూ.2వేల కోట్ల స్కాం జరిగినా వారికి తెలియలేదని, ఇందులో ఎనుముల వారిదే రాజ్యం నడుస్తోందన్నారు. పతకాల అమలుకు ఖజానా లేదంటున్న రేవంత్ ఫుట్ బాల్ ఆటకి, అందాల పోటీలకు, వాస్తు పేరుతో సచివాలయ పనులకు, పలుచోట్ల క్యాంపు ఆఫీసులకు వందల కోట్లు ఖర్చు చేస్తున్నాడని, ఆయనకు రైతులు, మహిళల పట్ల, పేదల పట్ల మనస్సు లేదని విమర్శించారు. మన సొమ్మును ఇతర రాష్ట్రాల్లో ప్రకటనలకు, ఎన్నికలకు, ఢిల్లీకి పంపిస్తున్నాడని ఆరోపించారు. కమీషన్లు రావని పేదల పథకాలు అమలు చేయడం లేదని, కమీషన్లు వచ్చే పనులను రేవంత్ చేపడుతున్నాడని విమర్శించారు. ఓట్లు పెట్టి దేవుణ్ణి మోసం చేసిన ఎగువేతల రేవంత్ రెడ్డి విద్యార్థులను, నిరుద్యోగులను, రైతులను. మోసం చేస్తున్నాడని అన్నారు. రైతు భీమా ప్రీమియం గడువు పూర్తయి నాలుగు నెలలు అయిందని, రైతులు చనిపోతే ఆ కుటుంబాల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. డిస్కం పేరుతో రైతులకు విద్యుత్తు కోతను తీసుకురానున్నారని



ఆరోపించారు. రిజర్వాయర్లు, మెయిన్ కెనాల్స్ పూర్తి చేసి వేల ఎకరాలకు నీరిచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వముదేనని, పిల్ల కాలువలు పూర్తి చేస్తే మరిన్ని ఎకరాలకు నీరు అందించవచ్చన్నారు. అడుగడుగునా రైతులను వేధిస్తున కాంగ్రెస్ కి ఎవరైనా ఓటు వేస్తారా అంటూ ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టి వేధిస్తున్న కాంగ్రెస్ ఓటమి అంచున ఉందన్నారు. వడ్లుకొనే తెలివిలేని రేవంత్ బీఆర్ఎస్ ని మొలకెత్తనివ్వనని అంటున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ పరిస్థితి ఆయనకు అర్థమైందని, ఆయన పని అయిపోయినందునే అధికారులు ఆయన మాట వినడం లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ బాగుండాలంటే బీఆర్ఎస్ మళ్లీ గెలిచి కేసిఆర్ ముఖ్యమంత్రి కావాలని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమంలో మానకొండూర్ నియోజకవర్గ ప్రజలు మనస్ఫూర్తిగా ఉద్యమం చేసినారని, 2001లో అన్నీ జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలను గెలుపొందిన నియోజకవర్గములో కరుడుగట్టిన కార్యకర్తలున్నారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో 24 గంటల నాణ్యమైన కరెంటు ఇస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వంలో పదకొండు గంటలకు తగ్గిందని, రైతు డిస్కంను ప్రవేశపెట్టి ఆరు ఏడు గంటలకే కుదించనున్నారని తెలిపారు. రైతు డిస్కం పేరిట సోలార్, విండ్ పవర్ ఇచ్చేలా చూస్తున్నారని, రాత్రి పూట కరెంటు ఎలా వస్తుందని ఆయన ప్రశ్నించారు. రైతుల ఉసురు తీసేందుకు రైతు డిస్కంలను తీసుకురానున్నారని ఆరోపించారు. ఇలాంటి రేవంత్ కి రైతులు ఎవరైనా ఓటు వేస్తారా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ రైతులు సైతం కేసీఆర్ ని గుర్తు చేస్తున్నారని, రేవంత్ కి ఓటు వేసేందుకు సిద్దంగా లేరని అన్నారు. రీఎంబర్స్ మెంట్ ని నిధులు విడుదల చేయకపోవడంతో కళాశాలల్లో సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని హరీష్ రావు ఆరోపించారు. బలహీన వర్గాల పిల్లలంటే రేవంత్ కి ఇష్టం లేదన్నారు. ఇప్పటి వరకు సీఎం, మంత్రులు రీ ఎంబర్స్ మెంట్ విషయం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఉన్నత విద్యకు 30లక్షల మంది విద్యార్థులు దూరమై ఒక తరం వెనుకబడే ప్రమాదం ఉందన్నారు. కాంట్రాక్టర్లకు డబ్బులు ఇస్తున్న రేవంత్ సర్కారు పేద విద్యార్థులకు ఇవ్వడానికి మనస్సు రావడం లేదని విమర్శించారు. రెండు లక్షల ఉద్యోగాలిస్తామని చెప్పిన రేవంత్ కేవంల 16వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందని, నిరుద్యోగులను మోసం చేసిందని ఆరోపించారు. తెలంగాణ ఏర్పడ్డాక రాష్ట్రాన్ని సస్యశ్యామం చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని, 23 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరందించినట్లు తెలిపారు. ప్రాజెక్టులు, ప్రధాన కాలువలు పూర్తి చేసినట్లు, పిల్ల కాలువలు అక్కడక్కడా పూర్తి చేస్తే మరిన్ని ఎకరాలకు నీరు అందించవచ్చన్నారు. ప్రతీ 20 ఏళ్లకోసారి ఓటరు జాబితా సవరణ (సర్) ని ఎన్నికల కమిషన్ చేపడుతుందని, దీనిపై బీఆర్ఎస్ కార్యకర్తలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. విచారణ సమయంలో అధికారుల వెంట బీఆర్ఎస్ బూత్ ఇంచార్జీలు ఉండాలని సూచించారు. రివిజన్ సమయంలో ఇతర పార్టీల వారి పేర్లను తొలగించే ప్రమాదం ఉందని, జాగ్రత్తగా గమనించాలని తెలిపారు. ఈ సమావేశమంలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణా రావు, ఇంచార్జీ రవీంధర్ రావు, కార్పోరేటర్ కాల్వ మల్లేశం, నాయకులు రవీందర్ సింగ్, ఎర్రోళ్ల శ్రీనివాస్, చల్ల హరిశంకర్, కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, రావుల రమేష్, సిద్దం వేణు, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కట్టుబడి ఉంది

**విజయవాడ,జూన్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కట్టుబడి ఉందని కేంద్ర వినియోగదారుల వ్యవహారాలశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి స్పష్టం చేశారు. ఒక రోజు పర్యటనలో భాగంగా విజయవాడ చేరుకున్న ఆయన.. నగరంలోని వాజ్‌పేయి పార్కులో స్వచ్ఛభారత్‌లో భాగంగా చీపురు పట్టి చెత్త ఊడ్చారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎమ్మెల్యే సుజనా చౌదరితో కలిసి పార్కులో మొక్కలు నాటారు. అనంతరం పార్క్‌కు వచ్చిన వాకర్స్‌తో ముచ్చటించారు. దేశంలో అత్యధిక కాలం సేవలందించిన ప్రధానిగా.. నరేంద్ర మోదీ చరిత్రలో నిలిచిపోయారన్నారు. 2014కు ముందు భారత ఆర్థిక వ్యవస్థ అత్యంత క్షీణ దశలో ఉందని.. మోదీ ప్రధాని అయ్యాక అత్యంత వేగంగా అభివృద్ధి చెందే ఆర్థిక వ్యవస్థగా భారత్ రూపాంతరం చెందిందని పేర్కొన్నారు. రైల్వే ఎలక్ట్రిఫికేషన్ జరిగిన రెండో దేశం భారత్ అని వివరించారు. ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు 8 రెట్లు పెరిగాయి. అమరావతి కోసం హడ్కో నుంచీ రూ.11వేల కోట్లు ఇచ్చామన్న జోషి.. అమరావతి కనెక్ట్ చేస్తూ ప్రత్యేక రైల్వే లైన్ కోసం నిధులు సమకూర్చినట్లు గుర్తుచేశారు. రాష్ట్ర అబివృద్ధి కోసం చంద్రబాబు, పవన్, మాధవ్ కలిసి బాగా పని చేస్తున్నారని ప్రహ్లాద్ జోషి కితాబిచ్చారు. రాజధాని అమరావతికి రోడ్, రైల్వే కనెక్టివిటీ పెంచుతున్నామని వెల్లడించారు.అమరావతి అభివృద్ధికి కేంద్రం నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నట్టు చెప్పారు.

# హర్మూజ్ ఇక టోల్ ఫ్రీ ఏరియా

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు.ఇరాన్‌తో కుదిరిన ఈ ఒప్పందాన్ని అమెరికా కాంగ్రెస్ పరిశీలనకు పంపనున్నట్లు ట్రంప్ చెప్పారు. ఈ ఒప్పందంలో ఇరాన్ అణ్వాయుధాలను అభివృద్ధి చేయబోదని స్పష్టంగా పేర్కొన్నామని వెల్లడించారు. ఇరాన్‌తో చర్చల తొలి దశ విజయవంతంగా పూర్తైందని.. రెండో దశ చర్చలు మరింత వేగంగా పూర్తవు తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇరాన్ ఒప్పందానికి సంబంధించిన పూర్తి పాఠ్యాన్ని అధికారిక కార్యక్రమంలో విడుదల చేస్తానని వెల్లడించారు. అమెరికా–ఇరాన్ మధ్య ఇటీవల కుదిరిన శాంతి ఒప్పందం ప్రపంచ రాజకీయాల్లో కీలక పరిణామంగా మారింది. ముఖ్యంగా హోర్ముజ్ జలసంధి పునఃప్రారంభం ప్రపంచ ఇంధన మార్కెట్లకు ఊరటనివ్వనుంది. ఇదిలా ఉండగా.. ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్ కీలక ప్రకటన చేసింది. అమెరికాతో ఒప్పందం అనంతరం ఇరాన్‌కు చెందిన చమురు ట్యాంకర్లు, ఇతర వాణిజ్య నౌకలు మళ్లీ సముద్ర మార్గంలో ప్రయాణాలు ప్రారంభించాయని వెల్లడించింది. అమెరికా విధించిన నౌకాదళ దిగ్బంధనం సడలింపుకు ఇది సంకేతమని పేర్కొంది. ప్రస్తుతం మూడు ఇరానియన్ చమురు ట్యాంకర్లు ఉత్తర హిందూ మహాసముద్రంలో ప్రయాణిస్తుండగా.. మరో రెండు నౌకలు అవసరమైన సరుకులు, పశువుల మేతతో దక్షిణ ఇరాన్ నౌకాశ్రయాల వైపు వెళ్తున్నాయని ఇరాన్ మీడియా తెలిపింది. ఏప్రిల్ 13 నుంచి అమల్లో ఉన్న అమెరికా నౌకాదళ ఆంక్షల నేపథ్యంలో ఇరాన్ నౌకల రాకపోకలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. అయితే తాజా ఒప్పందంతో ఆ దిగ్బంధనాన్ని ఎత్తివేసే పక్రియ అమలులోకి వచ్చిందని ఇరాన్ వర్గాలు చెబుతున్నాయి. ఈ పరిణామం ప్రపంచ చమురు సరఫరా వ్యవస్థపై సానుకూల ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.ర

# తెలంగాణ అభివృద్ధిపై మావరి పాఠాలు అవసరం లేదు

**న్యూఢిల్లీ,జూన్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ అభివృద్ధిపై తమకెవరూ పాఠాలు చెప్పాల్సిన పనిలేదని, ఎవరి కోసమో తాము తెలంగాణ అభివృద్ధికి పాటుపడడం లేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా మిగతా మెట్రో రైలు ప్రాజెక్టుల మాదిరిగానే హైదరాబాద్ మెట్రోకు కేంద్ర ప్రభుత్వం సహకారమందిస్తోందని కిషన్‌రెడ్డి అన్నారు. సాంకేతిక, ఆర్థిక విషయాలపై కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వాలు సహకరిస్తే ప్రాజెక్టులు సాకారమవుతాయన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి విమర్శల నేపథ్యంలో దిల్లీలో కిషన్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. తాను వద్దంటే ప్రాజెక్టులు ఎక్కడా ఆగవని చెప్పారు. మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి అనేక మార్పులను రాష్ట్రానికి కేంద్రం సూచించిందన్నారు. ప్రాజెక్టులను దొడ్డిదారిన ఆపే సంస్కృతి భాజపాకు లేదని.. కాంగ్రెస్‌కే ఉండొచ్చని వ్యాఖ్యానించారు. ఎవరి కోసమూ ప్రాజెక్టులను అడ్డుకోబోమన్నారు.తెలంగాణ అభివృద్ధి పట్ల మాకు చిత్తశుద్ధి ఉంది. గతంలో మెట్రో ఫేజ్–1కు కేంద్రం రూ.1,250 కోట్లు మంజూరు చేసింది. అనాలోచితంగా, దుందుడుకు ధోరణిలో సీఎం మాట్లాడటం సమంజసం కాదు. నాతో పాటు ప్రధాని మోదీ, కేంద్రానికి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ సర్టిఫికెట్ అవసరం లేదు. మేం రేవంత్‌రెడ్డికి కాదు.. తెలంగాణ ప్రజలకు జవాబుదారీ. రాష్ట్ర అభివృద్ధి కోసం 12 ఏళ్లుగా పనిచేశాం.. ఇప్పుడూ పనిచేస్తాం. ఇచ్చిన హామీలను తు.చ. తప్పకుండా అమలు చేస్తున్నాం. తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధి పట్ల మాకెవరూ పాఠాలు చెప్పనక్కర్లేదన్నారు. తెలంగాణ బిడ్డగా ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాటం చేశాను. దిల్లీకి వచ్చి రెండుసార్లు ధర్నా చేశాం. బిల్లు ఆమోదం పొందిన తర్వాతే ఏపీ భవన్‌లో ఆమరణ దీక్ష విరమించా. రైల్వేస్టేషన్ల అభివృద్ధి కోసం నాడు కేసీఆర్, నేడు రేవంత్‌రెడ్డికి లేఖలు రాశా. రేవంత్ కోరితే కాకుండా.. కేంద్ర ప్రభుత్వమే బాధ్యతగా తీసుకుని రైల్వేస్టేషన్ల అభివృద్ధి పనులు చేపట్టింది. తనపై సీఎం రేవంత్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ అనాలోచితంగా మాట్లాడుతున్నారన్న ఆయన.. తమకు రేవంత్‌రెడ్డి సర్టిఫికెట్ ఏమీ అవసరం లేదన్నారు. అభివృద్ధి అంశంలో తమకు పాఠాలు నేర్పాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ నేతలకు సూచించారు.

# అన్నలు లేరని అలుసు తీసుకుంటే ఖబర్దార్



**మంచిర్యాల,జూన్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కవిత తలపెట్టిన భూగర్భగని వద్ద 'బొగ్గుబాయి' కార్యక్రమంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 7 గని ఆవరణలోకి వెళ్లేందుకు ప్రయత్నించిన కవిత, టీఆర్ఎస్ శ్రేణులు, కార్మికసంఘం నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. గేట్లను తోసుకొని కవిత, పార్టీ శ్రేణులు గని ఆవరణలోకి దూసుకెళ్లారు. 'బొగ్గు బాయి' కార్యక్రమంలో తమను అడుగడుగునా సింగరేణి యాజమాన్యం అడ్డుకుంటుందని, కార్మికులతో కలిసి గేట్ మీటింగ్ పెట్టుకునే హక్కు తమకు ఉందని ఈ సందర్భంగా కవిత అన్నారు. సింగరేణి యాజమాన్యం కార్మికులకు కనీసం తాగునీటి సౌకర్యం కూడా కల్పించకుండా మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతోందని ఆరోపించారు. అడవిలో అన్నలు లేరని సింగరేణి యాజమాన్యం కార్మికులను వేధిస్తోందన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. కవిత మాట్లాడుతూ.. 'గతంలో రాహుల్, రేవంత్, భట్టి సింగరేణిలో పర్యటించలేదా? కార్మికుల సమస్యలు తెలుసుకుంటే తప్పేంటి?. పోలీసులను పెట్టుకుని ఎన్నిరోజులు అధికారంలో ఉంటారు?. కార్మికుల సమస్యలపై టీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుంది' అని అన్నారు. ఈ సందర్భంగా మావోయిస్టులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అడవిలో అన్నలు ఉంటే.. అప్పట్లో ఇక్కడ ధైర్యం ఉండేది. సింగరేణి అధికారులు పద్ధతిగా పనిచేసేవారు. అడవిలో అన్నలు లేరని, అడిగే దిక్కులేదని.. సింగరేణి యాజమాన్యం అనుకుంటోంది. కానీ, అడవిలో అన్నలందరూ ఇప్పుడు టీఆర్ఎస్‌లోనే ఉన్నారు. కార్మికుల హక్కులకు భంగం కలిగిస్తే వెంటాడుతాం అని అన్నారు.

# మతీన్ అండ్ ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం







### కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్

### తన జన్మదిన సందర్భంగా ఉదారతను చాటిన ఎం.ఏ మతీన్

### 400మంది పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ

**కరీంనగర్ టౌన్ జూన్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలో తరచూ ఏదో ఒక సందర్భంలో సామాజిక కార్యక్రమాలను చేపడుతూ సమాజ సేవ చేస్తున్న మతిన్ అండ్ ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. సోమవారం నగరంలోని శాస్త్రి రోడ్ లో మతీన్ అండ్ ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి ప్రముఖ సామాజిక కార్యకర్త ఎం.ఏ మతిన్ జన్మదినం సందర్భంగా నగరంలోని 66 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన, సుమారు 400మంది పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్ళను పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు హాజరై మాట్లాడారు. నగరంలోని 66వ డివిజన్ కు చెందిన సామాజిక కార్యకర్త ఎం.ఏ మతిన్ తన జన్మదినం సందర్భంగా ఔదార్యాన్ని చాటడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం అకాడమిక్ ఇయర్ ప్రారంభమైన దృష్ట్యా పేద విద్యార్థులకు పెన్నులు పెన్సిల్లు నోట్ బుక్స్, స్కూల్ బ్యాగ్స్ లను పంపిణీ చేసి ఉదారతను చాటడం హర్షించదగ్గ విషయం అన్నారు. కోవిడ్ 19 లో 615కుటుంబాలకు నెలకు సరిపడా రేషన్ సరుకులను అందించారని గుర్తు చేశారు. కోవిడిలో మృతి చెందిన వారి అంతక్రియలను సైతం నిర్వహించారన్నారు. కుల మతాలకతీతంగా అనాథ శవాలకు అంత్యక్రియలు నిర్వహించడం, ఫుడ్ ఫర్ హంగర్ కార్యక్రమం ద్వారా ప్రతి శనివారం 250 మందికి సరిపడా అంగడిలో ఉచిత భోజన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. గోల్డెన్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా ఎంఏ మతినున్న హయాంలో ప్రభుత్వ ఆసుపత్రిలో 3,500 లీటర్ల ప్యూరిఫైడ్ వాటర్ సిస్టంను విరాళంగా ఇచ్చారని చెప్పారు. రెగ్యులర్గా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నారన్నారు. మృత్యువుతో పోరాడే రోగులకు ఉచిత అంబులెన్స్ సర్వీస్ను సైతం అందుబాటులోకి తెచ్చారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటే విధంగా మానవసేవయే మాధవసేవ పరమావధిగా శ్రీరామన వమి సందర్భంగా అన్నదానం అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ రంజాన్ మాసంలో సైతం ఇఫ్తార్ విందులను ఏర్పాటు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మహిళలకు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడంతోపాటు వారి మానసిక ఉల్లాసానికి క్రీడలను సైతం నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు. పైన పేర్కొన్న కార్యక్రమాలను గడచిన మూడు సంవత్సరాలుగా నిర్విరామంగా కొనసాగిస్తున్నారు. కిసాన్ నగర్‌లో పోచమ్మ గుడి నిర్మాణానికి భూమిని విరాళంగా ఇచ్చి ఉదారతను చాటారు. మానవాళికి నిదర్శంగా నిలిచిన బృహత్తర కార్యక్రమాలు నిర్వహిస్తూ సామాజిక సేవలో తరిస్తున్న ఎంఏ మతిన్ కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మతిన్ అండ్ ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు తాడ వీరారెడ్డి, ఉపాధ్యక్షుడు పెద్ది వేణు, నగునూరి వేణు, మంద విజయ్, డాక్టర్ అస్మత్, మాడిశెట్టి రాము, తాళ్లపల్లి చిన్న, కీర్తి శ్రీను, డాక్టర్ అబ్దుల్ ఖుద్దుస్, మొహసీన్, అహ్మద్, గోటికార్ ప్రకాశ్, పోలోజు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో బ్రతికిన గొప్ప వ్యక్తి ఉల్పె కృష్ణ

### కురుమ సంఘం రాష్ట్ర ట్రస్ట్ బోర్డ్ సభ్యులు కొలుపుల నరసింహ



**హైదరాబాద్, జూన్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలుగు బుక్ ఆఫ్ రికార్డు అవార్డు గ్రహీత దివంగత ఉల్పే కృష్ణ క్రమశిక్షణే ఊపిరిగా కష్టమే ఇష్టంగా నిరాడంబరతే ఆలంబనగా చెరగని చిరునవ్వుతో అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ అందరి హృదయాలలో మంచి పేరు సంపాదించుకున్న కృష్ణ మీ జ్ఞాపకాలు మా అందరిలో మెదులుతూనే ఉంటున్నాయని తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు కొలుపుల నరసింహ పేర్కొన్నారు. మంగళవారం జియాగూడ కురుమ బస్తి లో శ్రీ రంగనాథ స్వామి కల్చరల్ అసోసియేషన్ మైదానంలో ఉల్పె కృష్ణ ( డోలక్ కృష్ణ) ప్రథమ వర్ధంతి సంతాప సభ నిర్వహించారు. ఈ సభకు కురుమ సంఘం రాష్ట్ర నాయకులు కొలుపుల నరసింహ, నర్సా వినోద్ కుమార్, ఉల్పె శ్రీనివాస్, రాకేష్, గోవింద్ రాజ్, జ్యోతి అమర్ బాబు, ఉల్పే శ్రీనివాస్, ఉల్పే శ్రీధర్ లు ముఖ్య అతిథులుగా హాజరై కృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు, ఈ సందర్భంగా కొలుపుల నరసింహ, శ్రీనివాస్ లు మాట్లాడుతూ.. కృష్ణ కురుమ సంఘం అభివృద్ధితోపాటు, ఆధ్యాత్మిక భజనలు నిర్వహిస్తూ, ప్రజల్లో భక్తి ఆధ్యాత్మిక చింతనను ఎంతో పెంపొందించేందుకు కృషి చేసిన గొప్ప వ్యక్తి కృష్ణ అని వారు కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలోని పాతబస్తీలో, డోలక్ కళాకారులకు, భజన కళాకారులకు, ఎంతో పేరు తెచ్చి తీసుకువచ్చేందుకు కృష్ణ అహర్నిశలు పాటుపడ్డాడని వారు సందర్భంగా గుర్తు చేశారు, ఈ సందర్భంగా, జంట నగరాలకు చెందిన, 10,భజన మండలి నిర్వాహకులు, శ్రీనివాస్, ప్రతాప్ సింగ్, ఆంజనేయులు, లక్ష్మణ్, పాన్ మండి కృష్ణ,, కే శ్రీనివాసులు తమ భజన మండలి, పలు భక్తి ఆధ్యాత్మిక గీతాలను, ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలపించి, ఆహూతులను అమితంగా ఆకట్టుకున్నారు, ఈ కార్యక్రమంలో, కృష్ణ సతీమణి, ఉల్పె లలిత, గుజ్జ సంగీత, గుజ్జ వెంకటేష్, బాలం కిరణ్ జ్యోతి, బాలం సంతోష్, అఖిల్, నిఖిల్, సాయి, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# కష్ట కాలంలో 'కాపు' కాసిన మానవత్వం

### - ఏఐటీయూసీ నేత లక్ష్మీనారాయణకు అండగా మున్నూరుకాపు

### - సంఘ సమాజానికి 'పే బ్యాక్' సందేశం..

### - కదిలిన కాపు గుండెలు, ఆస్పత్రిలో ఆర్థిక సాయం అందజేత

### -కార్మిక నేతకు ఆపన్నహస్తం.. కన్నీటి వేళ కరిగిపోయిన కుల బంధం!





**ఖమ్మం ప్రతినిధి, జూన్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం కార్మిక లోకానికి దశాబ్దాలుగా అండగా నిలిచిన సీపీఐ సీనియర్ నాయకులు, ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణ ప్రస్తుతం అనారోగ్యంతో ఆస్పత్రిలో శస్త్రచికిత్స పొందుతున్నారు. సమాజం కోసం తన జీవితాన్ని ధారపోసిన ఆ నిరుపేద నాయకుడు నేడు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారనే వార్త మున్నూరుకాపు సామాజికవర్గ పెద్దల హృదయాలను కదిలించింది. తాామున్నామంటూ మంగళవారం ఖమ్మం జిల్లా మున్నూరుకాపు సంఘం ప్రముఖులు తక్షణమే స్పందించి ఆపన్నహస్తం అందించారు. శస్త్రచికిత్స అనంతరం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న లక్ష్మీనారాయణను సాదరంగా పరామర్శించి, తమ వంతుగా సేకరించిన ఆర్థిక సహాయాన్ని అందజేసి పెద్ద మనసు చాటుకున్నారు. **సామాజిక బాధ్యతకు నిదర్శనం..** సమాజం నుండి మనం ఎంతో తీసుకుంటున్నామని, తిరిగి సమాజానికి ఏదో ఒకటి ఇవ్వాలనే 'పే బ్యాక్ టు సొసైటీ' సిద్ధాంతానికి ఈ సంఘటన నిలువెత్తు రూపంగా నిలిచింది. కష్టాల్లో ఉన్న సొంత రక్తాన్ని ఆదుకోవడం మున్నూరుకాపుల పుట్టుకతో వచ్చిన గుణమని ఈ సాయం ద్వారా మరోసారి నిరూపితమైంది. **సభ్యులకు పిలుపు : ఐక్యతతోనే సంఘ బలోపేతం!** "ఒకరి కష్టాన్ని మన కష్టంగా భావించినప్పుడే ఏ సంఘమైనా బలోపేతం అవుతుంది. నేడు గాదె లక్ష్మీనారాయణకు అందించిన ఈ తోడ్పాటు కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదు.. మున్నూరుకాపుల ఐక్యతకు, మానవత్వానికి ప్రతీక. భవిష్యత్తులో కూడా సంఘంలో ఏ ఒక్కరు ఆపదలో ఉన్నా ప్రతి ఒక్కరూ ఇదే విధంగా స్పందించి అండగా నిలవాలి. మన దాతృత్వమే మన సమాజానికి శ్రీరామరక్ష!"అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, జిల్లా అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రం నేతృత్వంలో ప్రముఖులు పొదిల రవికుమార్, పొన్నం వెంకటేశ్వర్లు, గుండాల కృష్ణ (ఆర్జేసీ), పాలెపు రమణ, గీతా వెంకన్న, శెట్టి భాస్కర్, మదూరి పూర్ణచంద్రరావు, రాపర్తి శరత్ కుమార్, శెట్టి రంగారావు, మేకల భిక్షమయ్య, తెడ్డు రమేష్, ఆకుతోట రాజశేఖర్, పగడాల మోహన్ రావు, ముత్యం కొండల్ రావు, పద్మం వెంకటేశ్వర్లు, వాసంశెట్టి రామారావు, సుంకం పుల్లారావు, అన్నం వెంకటేశ్వర్లు తదితరులు ఈ మానవీయ యజ్ఞంలో భాగస్వాములయ్యారు. లక్ష్మీనారాయణ త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

# వృద్ధాశ్రమ ప్రారంభోత్సవానికి సోమినేని కరుణాకర్‌కు ఆహ్వానం..



**వేములవాడ జూన్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** వేములవాడ రూరల్ మండలంలోని ఎదురుగట్ల గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ రూరల్ అధ్యక్షులు సోమినేని కరుణాకర్‌ను ఈరోజు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యువచైతన్య దీపం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న నిరాశ్రయుల వృద్ధాశ్రమ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమం ద్వారా నిరాశ్రయ వృద్ధులకు సేవలు అందించాలనే ఫౌండేషన్ లక్ష్యాలను వివరించారు. కార్యక్రమం విజయవంతం కావాలని సోమినేని కరుణాకర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఆహ్వాన కార్యక్రమంలో శేఖర్ సేనాపతి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ సెక్యూరిటీ కోర్సుల్లో ఆన్‌లైన్ శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ



**హైదరాబాద్ , జూన్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** నేషనల్ అకాడమీ అఫ్ సైబర్ సెక్యూరిటీ దేశ, విదేశాలలో అత్యంత ప్రాధాన్యత కలిగినటువంటి సైబర్ సెక్యూరిటీ కోర్సుల్లో ఆన్ లైన్ ట్రైనింగ్ కొరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆన్ లైన్ లో దరఖాస్తులు కోరబడుచున్నవి. ఇంటర్ పాస్, డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్ డిప్లొమా అండ్ ఇంజనీరింగ్ చదువుతున్న, పూర్తి చేసిన విద్యార్థులు ఈ సైబర్ సెక్యూరిటీ కోర్సుల్లో ఆన్ లైన్ ద్వారా ట్రైనింగ్ పొందేందుకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు అని నేషనల్ అకాడమీ అఫ్ సైబర్ సెక్యూరిటీ డైరెక్టర్ విమలా రెడ్డి తెలిపారు. కోర్సులు: సైబర్ సెక్యూరిటీ ఆఫీసర్, డిప్లొమా ఇన్ సైబర్ సెక్యూరిటీ అండ్ ఎథికల్ హాకింగ్, డిప్లొమా ఇన్ సైబర్ సెక్యూరిటీ అండ్ ఎథికల్ హాకింగ్, పీజీ డిప్లొమా ఇన్ సైబర్ సెక్యూరిటీ అండ్ ఎథికల్ హాకింగ్. మాస్టర్ ప్రోగ్రాం ఇన్ సైబర్ సెక్యూరిటీ అండ్ ఎథికల్ హాకింగ్. శిక్షణ కాలం 5 నుండి 10 నెలల వరకు, శిక్షణ అనంతరం కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆధ్వర్యంలో సర్టిఫికెట్స్ ప్రధానం చేయబడును. సైబర్ సెక్యూరిటీ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు దేశ, విదేశాలలో విస్తృత ఉపాధి అవకాశాలు గలవు. సైబర్ సెక్యూరిటీ కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులకు సాఫ్ట్వేర్, ఐ.టి, బ్యాంకింగ్, ఫైనాన్స్, హెల్త్ కేర్, రిటైల్ , ఈ కామర్స్, ఎడ్యుకేషన్ రంగం లో సైబర్ సెక్యూరిటీ ఆఫీసర్, ఇన్ఫర్మేషన్ ఆఫీసర్, ఇన్ఫర్మేషన్ అనలిస్ట్, పెనిట్రేషన్ టెస్టర్, సెక్యూరిటీ ఆర్కిటెక్ట్, ఐటీ సెక్యూరిటీ ఇంజనీర్, సెక్యూరిటీ సిస్టమ్స్ అడ్మినిస్ట్రేటర్, ట్రైనర్ మొదలగు ఉద్యోగావకాశాలు గలవు. ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునేందుకు వెబ్ సైట్ : www.nationalcybersecurityacademy.org ఫోన్ నెంబర్: 7893141797

# శాంతినగర్‌లో సామూహిక అక్షరాభ్యాసన



**కల్లూరు, జూన్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్) :** శాంతినగర్ లో గల ఎంపీపీఎస్ పాఠశాల నందు సామూహిక అక్షరాభ్యాసన కార్యక్రమం ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రత్నమధూరి అధ్యక్షతన నిర్వహించబడింది. పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వ ఉచిత పాఠ్య పుస్తకాలు నోటు బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శికొండూరి కిరణ్ కుమార్ మాట్లాడుతూ విద్య యొక్క అవశ్యకత, శాంతినగర్ లో పాఠశాల యొక్క ప్రాముఖ్యత ను వివరించారు. తల్లిదండ్రులు తమ అభిప్రాయాలలో మిడ్ డే మీల్స్ షెడ్ అవసరాన్ని తెలియపరిచారు. తదుపరి విద్యార్థుల కల్చరల్ యాక్టివిటీస్ నిర్వహించబడినవి.హాబిటేషన్ లో గల పురప్రముఖులు 19వ వార్డు కౌన్సిలర్ ఖమ్మంపాటి రాధా వీరయ్య, ఉపాధ్యాయులు సుధీర్, మాజీ వార్డు మెంబర్ కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఆశ కార్యకర్త జి సమాధానం, కనకపూడి జయరాజు, వెంకట లక్ష్మీ, మల్లాది త్రివేణి, కె మమత, ప్రసన్న కుమారి పాఠశాల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యవంశీ లియో క్లబ్ ఆఫ్ కోటి (జిల్లా 320-D) అధ్యక్షుడిగా అనిల్

### - సికింద్రాబాద్ లయన్స్ భవన్లో జరిగిన ఘన ప్రమాణ స్వీకారం



**హైదరాబాద్ జూన్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):**సూర్య వంశీ లియో క్లబ్ ఆఫ్ కోటి జిల్లా (320ఋ)అధ్యక్షుడిగా అనిల్ సికింద్రాబాద్ లైన్స్ భవన్ లో జరిగిన ఘన ప్రమాణస్వీకారం కార్యక్రమంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి లయన్స్ నాయకులు, లియో సభ్యులు మరియు పలువురు ప్రముఖులు హాజరై అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జి.అనిల్ సూర్యవంశీ మాట్లాడుతూ నేటి యువతే రేపటి భారతదేశానికి బలమైన పునాది. యువత సామాజిక సేవలో ముందుండి ప్రజలకు సేవ చేస్తే, దేశం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగుతుంది. ప్రతి యువకుడు సేవా భావంతో ముందుకు వచ్చి దేశ గౌరవాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం అనంతరం నూతన అధ్యక్షుడికి అందరూ శుభాకాంక్షలు తెలియజేసి, విజయవంతమైన పదవీకాలాన్ని ఆకాంక్షించారు.

# గ్రామీణ ఆరోగ్యానికి భరోసా ఆర్ఎంపీ, పీఎంపీలే...

**ఆర్ఎంపీ, పీఎంపీలు లేని గ్రామీణ సమాజాన్ని ఊహించుకోలేం**

**వారిపై దాడులు సరికాదు**

**గ్రామీణ వైద్యులు సేవలు నిలిపేస్తే ఆరోగ్య వ్యవస్థ స్థంభించే ప్రమాదం**

**ప్రభుత్వం వారికి తోడ్పాటు అందించాలి**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు**

**12 ఏళ్ల పాలన నేపథ్యంలో మానకొండూరులో ఆర్ఎంపీ, పీఎంపీలతో కేంద్ర మంత్రి "చాయ్ పే చర్చ"**

**తమపై దాడులను అరికట్టాలని కేంద్ర మంత్రికి ఆర్ఎంపీల వినతి**

**సంఘ భవనానికి ఆర్థిక సాయం అందించాలని విజప్తి**





**మానకొండూరు జూన్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ మెడికల్ కౌన్సిల్ మాపై దాడులు చేస్తున్నారు. మమ్ముల్ని ఇబ్బందులు పెడుతున్నారు. గ్రామీణ ప్రజల ఆరోగ్యానికి భరోసా ఆర్ఎంపీ, పీఎంపీలేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్ఎంపీ, పీఎంపీలు లేని గ్రామీణ సమాజాన్ని ఊహించుకోలేమని చెప్పారు. అలాంటి వారిపై దాడులు చేయడం సరికాదని, ప్రభుత్వం ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని కోరారు. గ్రామీణ వైద్యులు సేవలు నిలిపేస్తే ఆరోగ్య వ్యవస్థ స్థంభించే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ప్రధాని నరేంద్రమోదీ 12 ఏళ్ల పాలనను పురస్కరించుకుని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు ఉదయం మానకొండూరులోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలులో ఆర్ఎంపీ, పీఎంపీలతో "చాయ్ పే చర్చ" కార్యక్రమాన్ని నిర్వహించారు. మోదీ 12 ఏళ్ల పాలనలో సాధించిన విజయాలను, ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. సమాజంలో అట్టడుగునున్న చిట్ట చివరి వ్యక్తికి సైతం సంక్షేమ ఫలాలు అందించడమే బీజేపీ సిద్ధాంతమని, తూ.చ తప్పకుండా అమలు చేస్తున్న మహనీయుడు మోదీ అని కొనియాడారు. మోదీ పాలనా విజయాలను వివరించడంతోపాటు ప్రజలకు మరింత మేలు చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై అవసరమైన సలహాలు సూచనలు తీసుకునేందుకు "చాయ్ పే చర్చ" వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్లు ఫీల్డులో తమకు ఎదురవుతున్న సమస్యలను ఏకరవు పెట్టారు. కొంత మంది కావాలని తమపై అకారణంగా దాడులు చేస్తున్నారని వాపోయారు. తమపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, కఠిన చర్యలు తీసుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. మానకొండూరు నియోజకవర్గంలో ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్ల అసోసియేషన్ సంఘ భవనం లేదని, నూతన భవన నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలని విజప్తి చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ఆర్ఎంపీలపై దాడులను ఖండించారు. "ఆర్ఎంపీ, పీఎంపీలతో సమాజానికి మంచి జరుగుతోందే తప్ప నష్టం జరగడం లేదు. తక్కువ ఖర్చుతో కుటుంబ సభ్యుల్లా మెలుగుతూ వైద్య సేవ అందిస్తున్నది ఆర్ఎంపీలే. ఆర్ఎంపీలు లేని సమాజాన్ని ప్రజలు ఊహించుకోలేరు. అలాంటి వారిపై దాడులు చేయడం సమర్ధనీయం కాదు. ఆర్ఎంపీలు 10 రోజులు తమ సేవలను నిలిపివేస్తే గ్రామీణ ఆరోగ్య వ్యవస్థ పూర్తిగా స్థంభించిపోవడం ఖాయం. గ్రామీణ ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇస్తున్నది ఆర్ఎంపీలే." అని చెప్పారు. మోదీ పనితీరు గురించి మాట్లాడుతూ... "మోదీ విజన్ ఉన్న నేత. 10 ఏళ్ల ముందు ఈ దేశం ఎలా ఉంటుందో ఆలోచించి అందుకు అనుగుణంగా కార్యక్రమాలు చేపడతారు. డిజిటల్ విప్లవం అందులో భాగమే. 10 ఏళ్ల ముందు జన్ ధన్ ఖాతాలను ఓపెన్ చేసి డిజిటల్ లావా దేవీలను ప్రారంభిస్తే అందరూ హేళన చేశారు. ఇయాళ ఏమైంది? రోడ్డుపై చాయ్ అమ్ముకునే వ్యాపారాలు కూడా ఫోన్ పే, గూగుల్ పే ద్వారా లావా దేవీలు జరుపుతున్నారు. ఒక్క రూపాయి అవినీతికి తావు లేకుండా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల నగదును దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్దిదారుడి ఖాతాలోనే పడుతోంది."అని చెప్పారు. 12 ఏళ్ల పాలనలో కరీం నగర్ పార్లమెంట్ పరిధిలో జరిగిన అభివృద్ధిపైనా మాట్లాడారు. తన ఏడేళ్ల ఎంపీ పదవీ కాలంలో రూ.22 వేల కోట్లకు పైగా నిధులొచ్చాయన్నారు. విద్య, వైద్య, మౌలిక సదుపాయాల రంగాలకు పెద్ద ఎత్తున నిధులిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ లోనూ బీజేపీ సర్కార్ వస్తే... కేంద్ర నిధులు దుర్వి యోగం కాకుండా ఉంటాయన్నారు. "మా ప్రాధాన్యత విద్య, వైద్యం. పేద వాడికి కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తాం. మానకొండూరు లో ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్లకు సంక్షేమ భవన్ విషయంలో ల్యాండ్ చూపిస్తే సంఘ భవన నిర్మాణానికి తప్పకు ండా ఆర్థిక సాయం అందిస్తా."అని చెప్పారు. అందరికీ ఇచ్చారు అధికారం... ఈసారి బీజేపీకి ఇవ్వండి అవకాశం అంటూ అభ్యర్థించారు.

---

## పారిశుద్ధ్యమే ప్రజారోగ్యానికి పునాది: నగర మేయర్ కొలగాని శ్రీనివాస్







**కరీంనగర్ టౌన్ జూన్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలో నగర పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణ లక్ష్యంగా నిర్వహిస్తున్న శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ 29, 13, 38, 39 డివిజన్లలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా డివిజన్లలో మురికి కాలువల్లో పేరుకుపోయిన సిల్ట్ తొలగింపు పనులను మేయర్ స్వయంగా పరిశీలించి, పారిశుద్ధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని కాలువల శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.మేయర్ మాట్లాడుతూ, నగర ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం నగర పాలక సంస్థ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. పారిశుద్ధ్య నిర్వహణలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని, తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, కార్పొరేటర్లు సోమిడి వేణు, తెల్ల లక్ష్మి రమేష్, మాసం గణేష్, దేవసాని సరస్వతి సత్యనారాయణ, మున్సిపల్ అధికారులు, శానిటేషన్ వర్కర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## 45వ డివిజన్‌లో ఓపెన్‌ను జిమ్ ప్రారంభించిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్..







**కరీంనగర్ టౌన్ జూన్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 45వ డివిజన్ రాజీవ్ పార్క్‌లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో, సీఎస్ఆర్ నిధుల ద్వారా మలయప్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, యువతలో శారీరక దృఢత్వం పెంపొందించేందుకు ఓపెన్ జిమ్‌లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. పార్కులకు వచ్చే ప్రజలు, యువత, మహిళలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు.ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలతో పాటు ఆరోగ్యాన్ని ప్రోత్సహించే కార్యక్రమాల అమలుకు నగరపాలక సంస్థ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ ఓపెన్ జిమ్ ఏర్పాటుకు సహకరించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి, మలయప్ప ఫౌండేషన్ ప్రతినిధులకు మేయర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్ శ్రీమతి గుగ్గిళ్ళ జయశ్రీ, నగరపాలక సంస్థ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## 54వ డివిజన్‌లో ఘనంగా 'బడిబాట' కార్యక్రమం.. పాల్గొన్న కార్పొరేటర్ జి. ఉమారాణి



**కరీంనగర్ టౌన్ జూన్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరంలోని 54వ డివిజన్ పరిధిలో గల అంగన్‌వాడీ స్కూల్‌లో మంగళవారం 'బడిబాట' కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ప్రభుత్వ బడులలో చేరికలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక డివిజన్ కార్పొరేటర్ జి. ఉమారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఐదేళ్ల లోపు పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాలు ఎంతో మేలు చేస్తాయని, ఇక్కడ అందించే పౌష్టికాహారం, ప్రాథమిక విద్య పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని అన్నారు. అర్హులైన పిల్లలందరినీ తల్లిదండ్రులు అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ వరలక్ష్మి, ఆయా, మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. బడిబాటలో భాగంగా చిన్నారులకు అంగన్‌వాడీ సిబ్బంది సాదరంగా స్వాగతం పలికారు.



## చిన్నారుల ఆరోగ్యమే వైద్యాధికారుల 'రక్షా కవచం'


**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా డాక్టర్ ధనాలకోట రామారావు**

**- డయేరియా, పోలియో, నులిపురుగుల నిర్మూలనకు పిలుపు**

**- సేవా స్ఫూర్తితో ప్రజాక్షేత్రంలోకి 'ఆశా' కార్యకర్తలు**

**- ఇంటింటికీ చేరనున్న ఆరోగ్య సందేశం**





**ఖమ్మం ప్రతినిధి, జూన్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్) :** చిన్నారుల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా ఖమ్మం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ సరికొత్త కార్యాచరణతో ముందుకు సాగుతోందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనాలకోట రామారావు అన్నారు. ఖమ్మం నగరంలో మంగళవారం నిర్వహించిన ఆశ, నోడల్ ఆఫీసర్ల అత్యవసర సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి రామారావు పాల్గొని దిశా నిర్దేశం చేశారు. నేటి నుండి ప్రారంభమైన 'స్టాప్ డయేరియా క్యాంపెయిన్ 2026' ను కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా, ఒక పవిత్రమైన సామాజిక బాధ్యతగా భావించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో ఆశా కార్యకర్తలు స్వయంగా పర్యటించి, పారిశుద్ధ్యం యొక్క ప్రాముఖ్యతను, చేతులు శుభ్రంగా కడుక్కోవడంలోని ఆవశ్యకతను ప్రజలకు వివరించాలన్నారు. ముఖ్యంగా పసిపిల్లల ప్రాణాలు కాపాడే ఓఆర్ఎస్ ద్రావణం వినియోగం, జింక్ మాత్రల విశిష్టతపై తల్లులకు హృదయానికి హత్తుకునేలా అవగాహన కల్పించాలని నోడల్ అధికారులను కోరారు. రాబోయే రోజుల్లో పిల్లల భవిష్యత్తును సురక్షితం చేసేందుకు వైద్యశాఖ ప్రత్యేక వ్యూహంతో ముందుకు వెళ్తోందన్నారు. ఈ నెల (జూన్) 28, 29, 30 తేదీలలో నిర్వహించనున్న 'పల్స్ పోలియో' మహోద్యమంలో భాగంగా, జిల్లాలోని 05 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది కలిసికట్టుగా పనిచేయాలని డిఎం అండ్ హెచ్వో ఆదేశించారు. ఒక్క చిన్నారి కూడా ఈ రక్షణకు దూరం కాకూడదనే మానవీయ సంకల్పంతో పనిచేయాలన్నారు. అలాగే, జూలై 13న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని, పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు ఆటంకంగా మారే నులిపురుగుల నివారణకు 'ఆల్బెండజోల్' మాత్రలను ప్రతి ఒక్కరికీ అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశం అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు నేరుగా ఖమ్మం పట్టణంలోని శ్రీనివాస్ నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను సందర్శించారు. అక్కడ నిర్వహిస్తున్న రికార్డులను నిశితంగా పరిశీలించి, కేంద్రానికి వస్తున్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు. పేద ప్రజలకు అందించే వైద్య సేవల్లో ఎలాంటి లోపాలు ఉండకూడదని, ప్రతి రోగికి ఆస్పత్రిలో ఆత్మీయమైన, నాణ్యమైన చికిత్స అందాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా సిబ్బంది అంతా సమిష్టిగా శ్రమించి ఈ మూడు ప్రతిష్టాత్మక ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# సరిహద్దు భూ వివాదాలు పరిష్కారానికి చర్యలు

**- అటవీ, రెవెన్యూ భూముల సరిహద్దులపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**









**ఖమ్మం ప్రతినిధి, జూన్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అటవీ, రెవెన్యూ సరిహద్దు భూ వివాదాలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం డి.ఎఫ్.ఓ. అనూజ్ అగర్వాల్ లతో కలిసి అటవీ, రెవెన్యూ భూముల సరిహద్దులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ.. రెవెన్యూ, అటవీ భూమి సరిహద్దులలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపట్టినట్లు, శాఖలు సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో సీపే ల్యాండ్స్ ముటేషన్స్, ఫారెస్ట్, రెవెన్యూ సరిహద్దుల వివాదాలు, ఆర్వోఎఫార్ పట్టాల భూముల సమస్యల గురించి క్షేత్రాధికారులను అడిగి తెలుసుకున్నారు. జాయింట్ సర్వే చేపట్టే ముందు అటవీ, రెవెన్యూ అధికారులు కూర్చొని గైడ్ లైన్స్ ఫ్రేమ్ చేసుకొని సర్వే చేసి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆర్వోఎఫార్ పట్టాల భూములకు బోర్ల మంజూరుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. 2008, 2021-22 లలో పంపిణీ చేసిన ఆర్వోఎఫర్ లలో సమస్యలు క్షేత్రస్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. అటవీ సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరి దని, కొత్తగా ఆక్రమణలు జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్, డిఆర్వో సిహెచ్. రామ్మూర్తి, ఖమ్మం ఆర్డిఓ శ్రీనివాస్, ఎఫ్ఆర్ఓలు, తహశీల్దార్లు, అధికారులు, పాల్గొన్నారు.

# కార్మికులకు కనీస వేతనం 18 వేలు ఇవ్వాలి



**తల్లాడ, జూన్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వంను కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 13 వేల గ్రామపంచాయతీలో 54 వేలు మంది ఆన్లైన్లో నమోదైన వారితోపాటు మరో 6 వేలు మంది నమోదు కాని గ్రామపంచాయతీ కార్మికులు ఈ తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్నారని పెరుగుతున్న ధరకు అనుగుణంగా కనీస వేతనాలు జీవో 6ప్రకారం 14 వేల నుండి 18 వేల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం టియుసిఐ తల్లాడ బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎండిఓ శ్రీధర్ రాజు కు పంచాయతీ కార్మికులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షులు సంఘసాని శ్రీహరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియా మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 73 షెడ్యూలు జీవోలను రద్దు చేస్తూ మూడు జోలుగా చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కొత్త వేతనాల పెంపుదలను ప్రకటించారని ఈ పెంపుదలలో రాష్ట్రానికి పేరు ప్రతిష్టలు తెస్తున్న వేలాదిమంది గ్రామపంచాయతీ కార్మికులకు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్లుగా గుర్తించి వేతనాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. అతి తక్కువ వేతనంతో కడు దుర్భరమైన జీవితాలు గడుపుతూ కష్టాలను ఎదుర్కొంటున్న గ్రామపంచాయతీ కార్మికులకు కొత్త జీవోలు అమలు చేయాలని కోరారు. అనేక సంవత్సరాలు నుండి ఎలాంటి ఉద్యోగ భద్రత లేకుండా ఇన్సూరెన్స్ లేకుండా అభద్రత భావంతో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 6 ప్రకారం 14 వేల నుండి 18 వేల వరకు కేటగిరీలుగా జీతాలు పెంచాలని లేదా జీవో నెంబర్ 60 ప్రకారం మూడు కేటగిరీలుగా జీతాలు పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని పనిభారాన్ని తగ్గించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం తల్లాడ అధ్యక్షులు సంఘసాని శ్రీహరి, గ్రామపంచాయతీ కార్మికులు రామకృష్ణ, యాకూబ్, వెంకటేశ్వర్లు, చాంద్ పాషా, ఎల్లారావు, వేలాద్రి, సురేందర్ రెడ్డి, సుజాత, ధనమ్మ, లక్ష్మీ, రజిని, జ్యోతి, ప్రసన్నకుమార్, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అమరవీరుల స్మారకం అమరజ్యోతిని సందర్శించిన తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ

**ఈనెల 23వ తేదీ నుండి దశల వారీగా ఉద్యమకారుల గుర్తింపుకు సంప్రదింపులు..**

**ఆన్లైన్ ,ఆఫ్ లైన్ ద్వారా సలహాలు సూచనలు స్వీకరిస్తామని తెలిపిన కమిటీ**



**హైదరాబాద్ జూన్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్‌లోని తెలంగాణ అమరవీరుల స్మారకం అమరజ్యోతిని తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా అమరజ్యోతి ప్రాంగణంలో నిర్మించిన వివిధ గదులను పరిశీలించిన కమిటీ సభ్యులు, ప్రత్యేకంగా ఆడియో-విజువల్ రూమ్‌ను సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం కమిటీ చైర్మన్ కే. కేశవరావు నేతృత్వంలో అమరజ్యోతి కేంద్రంగా తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ కోదండరాం, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉద్యమకారులను గుర్తించే ప్రక్రియలో భాగంగా ఈ నెల 23వ తేదీ నుండి అమరజ్యోతి కేంద్రంగా వివిధ వర్గాలతో సంప్రదింపులు నిర్వహించాలని కమిటీ నిర్ణయించింది. ఇందులో విద్యార్థి జేఏసీ ప్రతినిధులు, కళాకారులు, రచయితలు, ప్రజా సంఘాల ప్రతినిధులు, అడ్వకేట్లు, డాక్టర్స్ తదితర వర్గాలతో సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలు,

సూచనలు స్వీకరించనున్నారు. 2001 నుండి 2014 వరకు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్న ప్రజా సంఘాల ఉద్యమకారులు, ఉద్యమకారుల సంక్షేమ కమిటీలు మరియు ఇతర వర్గాలతో రాజకీయాలకు అతీతంగా విస్తృత స్థాయిలో చర్చలు జరిపి ఉద్యమకారుల గుర్తింపుకు అవసరమైన సూచనలు, సలహాలను దశలవారీగా సేకరించాలని కమిటీ నిర్ణయించింది. ఈ ప్రక్రియను మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ విధానాల్లో సూచనలు స్వీకరించనున్నారు. ఆన్‌లైన్ విధానంలో ప్రత్యేక వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేయడంతో పాటు, ఆఫ్‌లైన్ విధానంలో ఉద్యమకారులు తమ ప్రతినిధ్యాలు సమర్పించేందుకు ప్రత్యేక అధికారులను నియమించి, అందిన అభిప్రాయాలు, వివరాలను నమోదు చేసే విధంగా చర్యలు చేపడుతున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

# ఎనిమిది రోజులుగా మురికి, దుర్వాసనతో కూడిన కుళాయి నీటితో ముకర్రంపుర నివాసితులు ఆందోళన

**- అఖీల్ ఫిరోజ్ నిరసన అనంతరం మున్సిపల్ అధికారులు చర్యలు**





**కరీంనగర్ టౌన్ జూన్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా ముకర్రంపుర (59వ డివిజన్)లో గత ఎనిమిది రోజులుగా, జోనల్ బ్యాంక్ వెనుక ప్రాంతంలోని నివాసితులు కుళాయి నీటిలోని దుర్వాసన, మురికి కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురుగు కాలువల నుండి వస్తున్న నీరు దుర్వాసన రావడమే కాకుండా, కలుషితం కావడం వల్ల ఆరోగ్యానికి కూడా హానికరంగా ఉందని స్థానిక నివాసితులు సమత్, బాబా, జబ్బర్ ఫిర్యాదు చేశారు. ప్రజల ఫిర్యాదు మేరకు, అఖీల్ ఫిరోజ్ (బి.ఆర్.ఎస్ మాజీ కార్పొరేటర్, 59వ డివిజన్ ముకర్రంపుర) వెంటనే మున్సిపల్ డి.ఇ.ను సంప్రదించి, ఈ సమస్య గురించి సంగినికి తెలియజేశారు. ఆయన జోక్యం తర్వాత, లైన్‌మ్యాన్‌ను ఘటనా స్థలానికి పిలిపించి, నీటి సరఫరా లైన్లను, నీటి నాణ్యతను తనిఖీ చేశారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడం ప్రభుత్వ యంత్రాంగం యొక్క బాధ్యత అని, గత 8 రోజులుగా కొనసాగుతున్న ఈ తాగునీటి కాలుష్య సమస్యను విస్మరించబోమని అఖీల్ ఫిరోజ్ అన్నారు. మున్సిపల్ అధికారుల ప్రకారం, జూన్ 17, బుధవారం నాడు ముతసిరా ప్రాంతంలో తవ్వకాలు జరిపి భూగర్భ నీటి పైపులైన్‌లోని లోపాన్ని, లీకేజీని తనిఖీ చేయనున్నారు. లోపాన్ని గుర్తిం చిన తర్వాత, మరమ్మతులు చేసి నీరు నిలిచిపోయే సమస్యను త్వరలో పరిష్కరిస్తారు. ప్రభుత్వ యం త్రాంగం తీసుకుంటున్న చర్యల ఫలితంగా, గత 8 రోజులుగా కొనసాగుతున్న నీటి సమస్య పరిష్కా రమై, ఆ ప్రాంత ప్రజలు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన నీటిని తాగగలరని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎస్సై మాటలను పేడచెవిన పెడుతున్నారు

**- హెల్మెట్ ధరించండి సుఖ ప్రయాణం చేయండి ఎస్సై చెప్పిన పట్టించుకోని ప్రయాణికులు**

**- తొర్రూరు పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం లారీ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు.**



**తొర్రూరు ప్రతినిధి ,జూన్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రమాదాలు అనేవి ఎప్పుడు, ఎక్కడ, ఎలా జరిగేది తెలియదు. మన ఆరోగ్యం కోసం మన పైన ఆధారపడి జీవిస్తున్న కుటుంబ సభ్యుల కోసం వారి యోగక్షేమాలు చూసుకునే మనమే అజాగ్రత్తలు వహిస్తే మనపై ఆధారపడి జీవించేవారు వారి పరిస్థితి ఏమిటి?. తొర్రూరు ఎస్సై మహేందర్ రెడ్డి ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రయాణికులకు పదేపదే తలకు హెల్మెట్ పెట్టి ప్రయాణం చేయమని ఎన్ని మాటలు చెప్పినా వారి మాట కు చాలామంది ప్రయాణికులు స్పందించడం లేదు. ప్రస్తుతం జరిగిన ఈ ప్రమాదాన్ని మీరే చూసి ఇప్పటికైనా బైక్ పై వెళ్లే ప్రయాణికులు హెల్మెట్ ధరించి ప్రయాణం చేస్తే ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని మనమే తెలుసుకోవాలని స్థానికులు కొందరు ఈ విషయంపై గుర్తు చేస్తున్నారు. కొమ్ములవంచకు చెందిన కోనేటి వెంకటయ్యకు తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. హెల్మెట్ ధరించి ఉంటే ఎంతో మేలు జరిగి ఉండేది. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల పరిధిలోని ఫతేపూర్ గ్రామంలో మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది వేగంగా వచ్చిన లారీ వాహనం ఒకదానికొకటి ఢీకొన్న ప్రమాదంలో నరసింహుల పేట మండలం లోని కొమ్ములవంచ గ్రామానికి చెందిన కోనేటి వెంకటయ్యకు తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నరసింహుల పేట మండలం కొమ్ములవంచ గ్రామానికి చెందిన కోనేటి వెంకటయ్య అతని బైక్ పై తొర్రూర్ వైపు వస్తున్న క్రమంలో ఫతేపూర్ గ్రామ సమీపంలోకి చేరుకోగానే ఎదురుగా వస్తున్న ఒక లారీ వెంకటయ్య బైకును బలంగా ఢీ కొట్టిందని అన్నారు వెంకటయ్య తలకు తీవ్రమైన గాయాలయ్యాయి ప్రమాద స్థలంలో తలకు తగిలిన గాయం నుండి పెద్ద ఎత్తున రక్తస్రావం కావడంతో ఆయన అక్కడే స్పృహ కోల్పోయి పడిపోయారని అన్నారు. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి 108 వాహనానికి సమాచారం అందించి క్షతగాత్రుడైన వెంకటయ్యను మెరుగైన చికిత్స నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించామని అన్నారు?. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. గత రెండు రోజుల క్రితమే అన్నారం రోడ్డులోగుర్తుర్ గ్రామానికి చెందిన యువకుడు తలకు హెల్మెట్ లేకపోవడం ద్విచక్ర వాహనం డీజిల్ ట్యాంకర్ ఢీకొని తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మరవక ముందే ఇలాంటి ప్రమాదాలు మండలంలో ఏదో ఒక ప్రాంతంలో జరుగుతూనే ఉన్నాయి. ఇప్పటికైనా ద్విచక్ర వాహనదారులు తలకు హెల్మెట్ ను ధరించి ప్రయాణం చేయడం మేలని అంటున్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కొరత సమస్య పరిష్కరించాలి... ఆర్డీఓకు కాంగ్రెస్ వినతి

**- సానుకూలంగా స్పందించిన ఆర్డీఓ షర్మిల - హామీ**

**కరీంనగర్ టౌన్ జూన్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈరోజు కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ల బృందం ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ షర్మిలని కలిసింది. ఈ సందర్భంగా వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ కరీంనగర్‌లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత ఏర్పడి లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే ఇసుక సరఫరా సమస్యను పరిష్కరించి నిర్మాణాలు సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓకి వినతిపత్రం అందజేశారు. వినతిపై సానుకూలంగా స్పందించిన ఆర్డీఓ షర్మిల, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని, సమస్యను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్ రెడ్డి, చాడ గుండా బుచ్చిరెడ్డి, సరళ ప్రసాద్, కార్పొరేషన్ కాంగ్రెస్ నాయకులు బొమ్మ ఈశ్వర్ గౌడ్, ఇమ్రాన్, వసీం మహమ్మద్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్య పునాదిని పటిష్టం చేసే 'పవిత్ర' బాధ్యత

- ఖమ్మం జిల్లాలో బిఎల్ఓలు, బిఎల్ఏలకు ప్రత్యేక శిక్షణ
- ప్రతి అర్హతగల పౌరుడికి ఓటు హక్కు
- పారదర్శక ఓటరు జాబితాయే లక్ష్యంగా అడుగులు









**ఖమ్మం ప్రతినిధి, జూన్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన, పవిత్రమైన ఆయుధం ఓటు హక్కు. సమాజ గమనాన్ని మార్చే ఆ ఓటు హక్కును ప్రతి ఒక్కరికీ కల్పించేందుకు, ఓటరు జాబితాను పూర్తి స్వచ్ఛతతో రూపొందించేందుకు ఖమ్మం జిల్లా యంత్రాంగం నడుం బిగించింది. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్ –2026) కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా.. బూత్ లెవల్ ఆఫీసర్లు (బిఎల్ఓలు), బూత్ లెవల్ ఏజెంట్ల (బిఎల్ఏలు) కోసం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల నిర్వహణలో అత్యంత కీలకమైన బాధ్యతను మోసే క్షేత్రస్థాయి సిబ్బందికి, ఓటరు జాబితాల సవరణ ప్రక్రియను ఒక ఉద్యమంలా ఎలా ముందుకు తీసుకెళ్లాలో ఈ శిక్షణలో అధికారులు సమగ్రంగా వివరించారు. **ఇంటింటికీ ఎన్నికల సిబ్బంది. జూన్ 25 నుండి మహోద్యమం!** రాబోయే జూన్ 25 నుండి జూలై 24 వరకు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇంటింటి గణన కార్యక్రమం జరగనుంది. ఎండనక, వాననక ప్రతి ఇంటి గడప తొక్కి, అర్హులైన ప్రతి పౌరుడిని ఓటరుగా నమోదు చేయడమే లక్ష్యంగా సిబ్బంది కదలబోతున్నారు. ఈ నేపథ్యంలో నిర్వహించిన శిక్షణలో.. ఎన్నికల సంఘం జారీ చేసిన తాజా మార్గదర్శకాలు, ఇంటింటి గణన విధానం, ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ–సేకరణ, ఓటర్ల వివరాల ధృవీకరణ, అలాగే క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ వంటి సాంకేతిక, ఆచరణాత్మక అంశాలపై పూర్తి అవగాహన కల్పించారు. "ఓటరు నమోదు అనేది కేవలం ఒక ప్రభుత్వ ప్రక్రియ కాదు, అది ఒక పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కును చేరవేసే సామాజిక యజ్ఞం." ఈ భావనను మనసులో ఉంచుకుని సిబ్బంది ప్రజలతో మమేకం కావాలని అధికారులు సూచించారు. గ్రామాలు, వార్డుల్లో పర్యటించే సమయంలో వృద్ధులు, దివ్యాంగులు, కొత్తగా 18 ఏళ్లు నిండిన యువతకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ, పూర్తి పారదర్శకతతో, ఖచ్చితత్వంతో ఓటరు జాబితాను సిద్ధం చేయాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే ఈ శిక్షణా కార్యక్రమంలో సంబంధిత ఉన్నతాధికారులు ఎన్. శేషగిరి, పి. జగన్నాదం, కె. రామారావు, ఎం. ప్రసాదరావు, ఎం. శ్రావణకుమార్, ఎం. సురేష్ కుమార్ లతో పాటు బిఎల్ఓలు, బిఎల్ఏలు ఇతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా పనిచేయాలి

- సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలి..
- ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలి
- వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా
- వైద్య ఆరోగ్యశాఖపై జిల్లా కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష..





**కరీంనగర్,జూన్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రధాన ధ్యేయంగా వైద్యులు, వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంగళవారం రాత్రి కలెక్టర్ తన చాంబర్‌లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు, ఇమ్యునైజేషన్ అధికారులు, వైద్యాధికారులు, ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులు, ఎస్టాబ్లిష్‌మెంట్, అకౌంట్స్ సూపరింటెండెంట్లు, ఏవో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్లు వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాలు, పాఠశాలలు, గ్రామపంచాయతీల్లో పెద్ద ఎత్తున వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించాలని ఆదేశించారు. మహిళలు, బాలికలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించిన కలెక్టర్, ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని పేర్కొన్నారు. ప్రతి అర్హులైన చిన్నారికి టీకాలు అందేలా కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలని ఆదేశించారు. ఆస్పత్రుల్లో మందుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఇతర వైద్య సిబ్బంది సమన్వయంతో గ్రామ గ్రామాన సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యలను మరింత ముమ్మరం చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో వైద్య సేవల్లో ఎలాంటి జాప్యానికి తావులేకుండా చూడాలని స్పష్టం చేశారు. జిల్లా స్థాయిలో సమగ్ర హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలని, క్షయవ్యాధి, మధుమేహం తదితర దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, ఇతర ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరుపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, అవసరమైన చోట్ల మరమ్మతు పనులు చేపట్టాలని సూచించారు. మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీల నిర్వహణ తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్, వైద్య ఆరోగ్యశాఖ సేవల నాణ్యత పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డిప్యూటీ డీఎంహెచ్‌వో, ఇమ్యునైజేషన్ అధికారులు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు, విత్తనాలపై భరోసా ఏదీ ..?





ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నైరుతి ప్రవేశించినా ఇప్పటికీ ఆశించిన వర్షాలు పడడం లేదు. రైతులు ఖరీఫ్‌కు సన్నద్ధం అవుతున్నా, అప్పుడే తొందరపడవద్దని, విత్తనాలు వేసుకోవద్దని వ్యవసాయాధికారులు హెచ్చరి స్తున్నారు. మరోవైపు సన్నరకాలను, డిమాండ్ ఉన్న వంగడాలనే వేయాలని తెలంగాణ ప్రభుత్వం తాజాగా సూచించింది. నిజానికి ఏ పంటలు వేయాలో రైతులకు సూచించి, అందుకు అనుగుణంగా ఎరువులు, విత్తనాలను సరఫరా చేసే విధానం అవంబించి ఉంటే ఇవాళ వ్యవసాయ సంక్షోభం ఉండేది కాదు. ఏ భూములు ఏ పంటలకు అనువో ఇన్నేళ్లయినా గుర్తించి, రైతులను వ్యవసాయానికి అనుగుణంగా సన్నదం చేయడంలో తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. మరోవైపు ఎల్‌నినో భయ పెడుతున్న వేళ రైతులకు తగిన సూచనలు, సలహాలు చేయడం లేదు. ప్రణాళికలు సిద్ధం చేయడం లేదు. అందుకే ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఏటా రైతులు బలవుతున్నారు. నీటి లభ్యత, భూముల వివరాల ఆధారంగా పంటలు పండించే పద్ధతి కానరావడం లేదు. రైతులు కూడా తమకు తెలిసిన వరిని పండిస్తున్నారు. డిమాండ్ ఉన్న పంటలు పండించి, ఆర్థికంగా ఎదగడం లేదు. కాగా ఈ ఏడాది సాధారణ వర్షపాతం కంటే తక్కువ నమోదవుతుందని ఐఎండి. అంచనా వేసింది. ఎల్‌నినో రాష్ట్రంపై ప్రభావం చూపుతుందని రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు వెల్లడించాయి. అందుకు తగ్గ ప్రణాళికలతో సన్నద్ధం కావాలని ఆదేశించినా., అదేమిటో రైతులకు బోధపడడం లేదు. రాష్ట్రంలో అత్యధికంగా వ్యవసాయం సాగేది ఖరీఫ్‌లోనే. నిరుడు పంటల సరళిలో మార్పులు చోటు చేసుకున్నప్పటికీ మొత్తంగా విస్తీర్ణ పరంగా సాధారణ సాగు నమోదైంది. అయితే వర్షాభావం, అకాల, భారీ వర్షాలు, తుపాన్లతో పంట నష్టాలు సంభవించి అన్నదాతలను ఆర్థికంగా నష్టపరిచాయి. కీలక సమయంలో వర్షాల్లేక కొన్ని ప్రాంతాల్లో పంట నష్టం వాటిల్లింది. ఖరీఫ్‌లో డ్రై స్పెల్ వందల మండలాలల్లో తిష్ట వేసినా ప్రభుత్వం కేవలం పెద్దగా పట్టించుకోలేదు. ఎపిలో రబీలో దుర్భిక్ష పరిస్థితులు విస్తరించగా 51మండలాల్లో కరువును ప్రకటించి చేతులు దులుపుకుంది. ప్రకటించిన మండలాల్లో కూడా రైతులకు ఎలాంటి ప్రత్యేక సహాయమూ చేయలేదు. ఇంకో వైపు ఖరీఫ్, రబీ రెండు సీజన్లలో రైతులకు ఏ పంటకూ ధర రాక, ధర ఇప్పించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టక రైతులు నష్టాలను చవిచూశారు. కేంద్రం కూడా ఒక పద్దతి ప్రకటించడం లేదు. ఎల్‌నినోతో ఏ పంటలు వేసుకోవాలో, దేనికి మద్దతు ఇస్తరో తెలియడం లేదు. తెలంగాణలో మక్కజొన్న, జొన్న పంటలు వేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. వాటికి గిట్టుబాటు ధరలు లేక తల్లడిల్లారు. పంటలు కొనుగోలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది. ఖరీఫ్ ముంచుకొస్తున్నా, నేటికీ సక్రమంగా ధాన్యం సేకరణ జరగలేదు. ఇకపోతే ఈఖరీఫ్‌లో సేద్యానికి రైతులకు అత్యవసరంగా కావాల్సినవి నాణ్యమైన విత్తనాలు,ఎరువులు, క్రిమిసంహారక మందులు, పెట్టుబడులు. రైతులకు అవసరమైన మొత్తం విత్తనాల్లో ప్రభుత్వం రాయితీపై అందించేవి 30 శాతమే. అవీ కొన్ని పంటలకే పరిమితం. ఎపిలో వేరుశనగ విత్తనాల పంపిణీ ఏర్పాట్లు ఆలస్యమయ్యాయి. వరి, కందులు, ఇతర అపరాలూ అంతే. పచ్చిరొట్ట పంట విత్తనాలిస్తున్నామంటున్నా బహిరంగ మార్కెట్ ధరలే రాయితీ విత్తనాలకూ నిర్ణయించారు. రాయితీ విత్తనాల పంపిణీ యావత్తూ అదే తీరు. సీజన్ ప్రారంభానికి ముందు నుంచీ కేంద్రం ఆదేశాలతో యూరియా, డిఎపి వాడకాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం ప్రత్యేక యాప్‌లని, కార్డులని, పైలెట్ ప్రాజెక్టులని ప్రహసనం లేవనెత్తి రైతుల్లో, ముఖ్యంగా కౌలు రైతుల్లో గుబులు రేపింది. నిరుడు ప్రభుత్వ ముందుచూపు లేక యూరియా దొరక్క రైతులు ఇబ్బంది పడగా, ఆ పరిస్థితులే ఇంకా కొనసాగుతున్నాయి. నకిలీ, కల్తీ, అనుమతుల్లేని పత్తి విత్తనాల బెడద ఉండనే ఉంది. కేంద్రం పెంచిన డీజిల్, పెట్రోలు ధరలు, ఎరువుల ధరలు రైతాంగాన్ని కుంగదీస్తున్నాయి. తొలకరి సంకేతాలతో రైతన్నలు సాగుకు సిద్ధమయ్యేందుకు కావాల్సిన పెట్టుబడులు సమకూర్చడంపై ప్రభుత్వంలో నెలకొన్న స్తబ్దత ఆందోళన కలిగిస్తుంది. ఎపిలో కౌలు రైతులకు రెండేళ్లల్లో ఒక్క రూపాయి ఇవ్వలేదు. ఈసారైనా ఇస్తారో లేదో తెలీదు. కౌలు రైతులకు గుర్తింపు కార్డుల ఊసే లేదు. నిరుడు అక్టోబర్‌లో మొంథా తుపాన్ రాగా నేటికీ రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదు. పంటల బీమా సొమ్ము లేదు.

కరువు మండలాల్లో రైతులకు పరిహారం లేదు. రెండేళ్లల్లో రైతులకు సున్నా వడ్డీ రూపాయి కూడా విడుదల చేయలేదు. వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలు పుస్తకాలకే పరిమితం అయ్యింది. ప్రాజెక్టుల కింద నీటి విడుదలకు షెడ్యూల్ ఇచ్చినా ఎల్‌నినో, వర్షాభావాలను పరిగణనలోకి తీసుకోవాలి. సేద్యం సజావుగా సాగాలంటే రైతుల అవసరాలన్నింటినీ తీర్చేందుకు ప్రభుత్వంలో చిత్తశుద్ధి, ముందుచూపు, సన్నద్ధత అవసరం. ఇకపోతే తెలంగాణలో ప్రభుత్వం తీరు సక్రమంగా కనిపించడం లేదు. దేశీయంగానే కాకుండా అంతర్జాతీయ మార్కెట్‌లోనూ డిమాండ్ ఉన్న 8 రకాల మేలైన వరి వంగడాలనే సాగు చేసేలా రైతులను ప్రభుత్వం ప్రోత్సహించాలని వ్యవసాయ విశ్వవిద్యాలయ ఆచార్యులు, శాస్త్రవేత్తలు సూచించారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా అవగాహన సదస్సులను నిర్వహించాలన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సబ్‌కమిటీ ఎనిమిది రకాల వంగడాలను సాగు చేయించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని శాస్త్రవేత్తలు మంత్రులకు సూచించారు. ఈ వంగడాలకు మార్కెట్‌లో ఉన్న డిమాండ్ వల్ల ప్రభుత్వ మద్దతు ధర కంటే చాలా ఎక్కువ ధర లభించే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా అమెరికా, ఆస్ట్రేలియా, యూర్‌పలలో ఈ బియ్యానికి విపరీతమైన ఆదరణ ఉందని, వీటికి విత్తనాల కొరత కూడా లేదని వివరించారు. అంతర్జాతీయ మార్కెట్ ధరల్లో వచ్చే ఒడిదొడుకుల నుంచి రైతులకు రక్షణ లభించాలన్నా ఈ 8 రకాల సాగు ఒక్కటే మార్గమని తెలిపారు.

రాష్ట్రంలో సాగవుతున్న అన్నిరకాల సన్న బియ్యానికి మార్కెట్‌లో ఆదరణ లభించడం లేదని, కొన్నిరకాల ధాన్యాన్ని మిల్లింగ్ చేస్తున్నప్పుడు నూకలు ఎక్కువగా వస్తున్నాయని పౌర సరఫరాల శాఖ అధికారులు మంత్రులకు వివరించారు. డిమాండ్ లేని రకాల సాగును క్రమంగా తగ్గించి, ఎగుమతులకు ఉపయోగపడే నిర్దిష్ట రకాలనే ప్రోత్సహించాలని అభిప్రాయపడ్డారు. అయితే ఇది క్షేత్రస్థాయిలో రైతులకు చేరాలి. వారికి సక్రమంగా విత్తనాలు సరఫరాచేసి, అవే పంటలు పండించేలా ప్రోత్సహించేందుకు నడుం బిగించాలి. అప్పుడే సత్ఫలితాలు సాధించగలం.

# రెండో వన్డేలో కుల్దీప్ యాదవ్ రీఎంట్రీ..



అఫ్గానిస్థాన్‌తో మూడు వన్డేల సిరీస్‌లో శుభారంభం చేసిన టీమిండియా మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. బుధవారం లక్నో వేదికగా జరగనున్న రెండో వన్డేలో శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని భారత జట్టు పర్యాటక అఫ్గానిస్థాన్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్‌లో విజయం సాధించి మూడు వన్డేల సిరీస్‌ను ఆఖరి మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో కైవసం చేసుకోవాలనే పట్టుదలతో టీమిండియా ఉంది. తద్వారా ఆఖరి మ్యాచ్‌లో బెంచ్ బలాన్ని పరీక్షించాలని టీమిండియా మేనేజ్‌మెంట్ భావిస్తోంది. ఈ సిరీస్‌తోనే టీమిండియా వన్డే ప్రపంచకప్ 2027 సన్నాహకాలను ప్రారంభించింది. మెగా టోర్నీకి కావాల్సిన కాంబినేషన్ కోసం ప్రయోగాలు చేస్తామని సిరీస్ ప్రారంభానికి ముందే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ స్పష్టం చేశాడు. ఈ క్రమంలోనే రెండో వన్డేలో భారత తుది జట్టులో మార్పులు ఉంటాయనే చర్చ జరుగుతోంది. తొలి మ్యాచ్‌లో సీనియర్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను కాదని హర్ష్‌దూబేను టీమిండియా ఆడించింది. అతను అరంగేట్ర మ్యాచ్‌లోనే (3/47) మూడు వికెట్లతో సత్తా చాటాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో తీవ్రంగా నిరాశపర్చడం, అఫ్గాన్‌తో ఏకైక టెస్ట్‌లో వికెట్లు తీయకపోవడంతో కుల్దీప్ యాదవ్‌పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అరంగేట్ర పేసర్ మానవ్ సుతార్ ఐదు వికెట్లతో సత్తా చాటగా.. కుల్దీప్ యాదవ్ ఆ స్థాయిలో రాణించలేకపోయాడు. కానీ కుల్దీప్ యాదవ్‌కు వన్డేల్లో మంచి రికార్డ్ ఉంది. ఈ క్రమంలోనే అతన్ని రెండో వన్డేల్లో బరిలోకి దించే అవకాశం ఉంది. తొలి వన్డేలో రోహిత్ శర్మ మణికట్టుకు గాయమైంది. మైదానంలోనే చికిత్స తీసుకున్న అతను ఆ తర్వాత ఆట కొనసాగించినా.. శుభ్‌మన్ గిల్‌తో సమన్వయ లోపం కారణంగా రనౌటయ్యాడు. తొడ కండరాల గాయం నుంచి ఇటీవలే కోలుకున్న రోహిత్.. తొలి వన్డేలో చాలా అసౌకర్యంగా కనిపించాడు. దాంతోనే అతను రెండో వన్డే ఆడటంపై సందేహాలు నెలకొన్నాయి. అతనికి విశ్రాంతి ఇస్తే యశస్వి జైస్వాల్ ఓపెనర్‌గా బరిలోకి దిగుతాడు. జైస్వాల్ కూడా చాలా రోజుల నుంచి వన్డే టీమ్‌లో అవకాశం కోసం ఎదురు చూస్తున్నాడు. ధర్మశాల వన్డేలో అరంగేట్రం చేసిన గుర్నూర్ బ్రార్ అద్భుత ప్రదర్శన కనబర్చాడు. మూడు వికెట్లతో అఫ్గాన్ పతనాన్ని శాసించాడు. జట్టులో ఉన్న మరో అన్‌క్యాప్‌డ్ ప్లేయర్ ప్రిన్స్ యాదవ్ ఆఖరి వన్డే వరకు వేచి చూడాల్సిందే. ఒకవేళ అతనికి అవకాశం ఇవ్వాలనుకుంటే గుర్నూర్ బ్రార్, ప్రసిధ్ కృష్ణలో ఒకరు బెంచ్‌కు పరిమితమవుతారు. మిగతా కాంబినేషన్‌లో పెద్దగా మార్పు జరిగే అవకాశం లేదు. అఫ్గాన్‌తో రెండో వన్డేకు భారత తుది జట్టు(అంచనా) శుభ్‌మన్ గిల్(కెప్టెన్), రోహిత్ శర్మ/యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్(కీపర్), వాషింగ్టన్ సుందర్, నితీష్ కుమార్ రెడ్డి, హర్ష్‌దూబే, గుర్నూర్ బ్రార్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిధ్ కృష్ణ/ప్రిన్స్ యాదవ్.

# రూ.50కే ఉప్పల్ మ్యాచ్ టికెట్స్..



తెలంగాణలో యువ క్రికెటర్ల ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) నిర్వహిస్తున్న టీజీ20 లీగ్ 2026 తొలి సీజన్‌కు రంగం సిద్ధమైంది. జూన్ 21 నుంచి హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం వేదికగా ఈ టోర్నీకి తెరలేవనుంది. అయితే ఈ టోర్నీకి టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించనున్నారు. టైటిల్ స్పాన్సర్‌షిప్‌ను శ్రీనిధి యూనివర్సిటీ దక్కించుకుంది. లీగ్ ప్రారంభానికి సమయం దగ్గరపడటంతో అభిమానులను ఆకర్షించడానికి హెచ్‌సీఏ, ఫ్రాంచైజీలు క్యాంపైన్‌ను నిర్వహిస్తున్నాయి. తెలంగాణలో యువ క్రికెటర్ల ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) నిర్వహిస్తున్న టీజీ20 లీగ్ 2026 తొలి సీజన్‌కు రంగం సిద్ధమైంది. జూన్ 21 నుంచి హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం వేదికగా ఈ టోర్నీకి తెరలేవనుంది. అయితే ఈ టోర్నీకి టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించనున్నారు. టైటిల్ స్పాన్సర్‌షిప్‌ను శ్రీనిధి యూనివర్సిటీ దక్కించుకుంది. లీగ్ ప్రారంభానికి సమయం దగ్గరపడటంతో అభిమానులను ఆకర్షించడానికి హెచ్‌సీఏ, ఫ్రాంచైజీలు క్యాంపైన్‌ను నిర్వహిస్తున్నాయి. ఈ టోర్నీలో 8 జట్లు ఇతర టీమ్స్‌తో ఒక్కో మ్యాచ్ ఆడనున్నాయి. లీగ్ దశ ముగిసే సరికి టాప్-4లో నిలిచిన టీమ్స్ ప్లే ఆఫ్స్ ఆడుతాయి. జులై 11న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. పాలమూరు స్ట్రైకర్, అన్విత ఖమ్మం ఏసెస్ మధ్య తొలి మ్యాచ్ జరగనుంది. మంగళవారం బేగంపేట్‌లో నిర్వహించిన కార్యక్రమానికి హెచ్‌సీఏ కార్యదర్శి జీవన్ రెడ్డి, టీజీ20 గవర్నింగ్ కౌన్సిల్ ఛైర్మన్ ఆగం రావు, హెచ్‌సీఏ, ఫ్రాంచైజీల యాజమానులు హాజరయ్యారు. టీజీ20 గవర్నింగ్ కౌన్సిల్ ఛైర్మన్ ఆగం రావు లీగ్ వివరాలను వెల్లడించారు. విజేత జట్టుకు రూ. కోటి నగదు బహుమతి, రన్నరప్‌గా నిలిచిన టీమ్‌కు రూ.50 లక్షలు, మూడు, నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లకు రూ.25 లక్షల చొప్పున ప్రైజ్‌మనీ అందజేస్తామని చెప్పారు. ఉప్పల్ స్టేడియంలో తొలి మ్యాచ్‌కు ముందు వేడుకలు ఉంటాయని చెప్పారు. మ్యూజిక్ డైరెక్టర్ తమన్ మ్యూజిక్ కాన్సర్ట్, లేజర్ షో ఉంటుందని చెప్పారు. ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ మినహా.. ఐపీఎల్ రూల్స్ అన్నీ ఈ లీగ్‌లో ఉంటాయని స్పష్టం చేశారు. డిస్ట్రిక్ యాప్‌లో మ్యాచ్‌ల టికెట్లు అందుబాటులో ఉన్నాయని, ఒక్కో టికెట్ ధర రూ.50 నుంచి 100గా నిర్ణయించామని చెప్పారు. ఈ మ్యాచ్‌లన్నీ స్టార్ స్పోర్ట్స్ తెలుగు ఛానెల్‌తో పాటు ఓటీటీ ఫ్లాట్‌ఫామ్ జియో హాట్‌స్టార్ యాప్‌లో ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి.

# గొడవపై వైభవ్ సూర్యవంశీకి జరిమానా



కేవలం 15 ఏళ్ల వయసు ఉందని చెప్పి ఎలాంటి ప్రవర్తనకైనా మినహాయింపు లభించదు. భారత యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ ఈ విషయాన్ని గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సోమవారం జరిగిన భారత్-ఏ, శ్రీలంక-ఏ జట్ల మధ్య మ్యాచ్ అనంతరం సూర్యవంశీ ఓ శ్రీలంక ఆటగాడితో వాగ్వాదానికి దిగినట్లు, అనంతరం అతడిని తోసినట్లు వీడియోల్లో కనిపించింది. భారత్ సూపర్ ఓవర్‌లో ఓడిపోయిన తర్వాత ఈ ఘటన చోటుచేసుకోవడంతో మ్యాచ్‌పై చర్చ మొత్తం ఈ వివాదం వైపు మళ్లింది. ఈ ఘటనపై న్యూస్18తో మాట్లాడిన మాజీ అంపైర్ అనిల్ చౌదరి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆటగాళ్లు భౌతికంగా ఒకరినొకరు తాకే పరిస్థితి రావడం సరైంది కాదని, మ్యాచ్ నిర్వహించిన ఫీల్డ్ అంపైర్లు కూడా పరిస్థితిని మరింత సమర్థంగా నియంత్రించాల్సి ఉండేదని ఆయన అభిప్రాయపడ్డారు. ఐసీసీ నిబంధనలు ఏమంటున్నాయి ఇప్పటివరకు అంతర్జాతీయ క్రికెట్ మండలి అధికారిక ప్రకటన విడుదల చేయకపోయినా, ఈ ఘటనను ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.12 కింద పరిశీలించే అవకాశం ఉంది. ఈ నిబంధన ప్రకారం మ్యాచ్ సమయంలో ఆటగాడు, సపోర్ట్ స్టాఫ్, అంపైర్, మ్యాచ్ రిఫరీ లేదా ఇతర వ్యక్తితో అనుచితంగా తాకడం ఉల్లంఘనగా పరిగణిస్తారు. అనిల్ చౌదరి ప్రకారం, వీడియోలో ఆటగాళ్ల మధ్య భౌతిక ఘర్షణ జరిగినట్లు స్పష్టంగా కనిపిస్తోందని, ఇప్పుడు ఈ వ్యవహారంలో మ్యాచ్ రిఫరీ పాత్ర కీలకంగా మారుతుందని చెప్పారు. మ్యాచ్ రిఫరీ ప్రదీప్ జయప్రకాశన్ ఈ అంశంపై త్వరలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు. నిర్ణయం ఎలా తీసుకుంటారు ఈ ఘటన వెనుక అసలు కారణాలు ఏమిటి, దాగడం వెనుక ఉద్దేశపూర్వకంగా జరిగిందా లేదా అనుకోకుండా జరిగిందా, దాన్ని నివారించే అవకాశం ఉందా వంటి అంశాలను మ్యాచ్ రిఫరీ పరిశీలిస్తారు. అంపైర్ల నివేదికను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. అలాగే క్రికెట్ రూల్స్ తీవ్రత ఎంత, ఎదుటి ఆటగాడికి గాయమైందా లేదా, వివాదం ఎంతవరకు వెళ్లింది వంటి అంశాలు కూడా తుది నిర్ణయాన్ని ప్రభావితం చేస్తాయి. సూర్యవంశీకి ఎలాంటి శిక్ష పడొచ్చు అనిల్ చౌదరి అభిప్రాయం ప్రకారం, ఈ ఘటనను ఉల్లంఘనగా నిర్ధారిస్తే వైభవ్ సూర్యవంశీపై మ్యాచ్ ఫీజులో 50 శాతం వరకు జరిమానా విధించే అవకాశం ఉంది. అదనంగా ఒకటి లేదా రెండు డీమెరిట్ పాయింట్లు కూడా ఇవ్వవచ్చు. తక్కువ తీవ్రత కలిగిన కేసుల్లో అధికారిక హెచ్చరిక లేదా మందలింపు విధించే అవకాశమూ ఉంది. ఒక ఆటగాడు 12 నెలల వ్యవధిలో నాలుగు డీమెరిట్ పాయింట్లు సంపాదిస్తే మ్యాచ్‌ల నుంచి సస్పెన్షన్ విధించే అవకాశం ఉంటుంది. అసలు ఏమి జరిగింది సూపర్ ఓవర్‌లో భారత్-ఏ జట్టుకు 17 పరుగుల లక్ష్యం లభించింది. అయితే సూర్యాంశ్ షెడ్గే, వైభవ్ సూర్యవంశీ జోడీ కేవలం 9 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీంతో శ్రీలంక-ఏ జట్టు విజయం సాధించింది. మ్యాచ్ ముగిసిన తర్వాత మైదానం విడిచివెళ్తున్న సమయంలో ఇరు జట్ల ఆటగాళ్ల మధ్య మాటల యుద్ధం జరిగినట్లు సమాచారం. ఆ సమయంలో సూర్యవంశీ ప్రత్యర్థి బౌలర్ వైపు దూసుకెళ్లి, మధ్యలో జోక్యం చేసుకున్న మరో ఆటగాడిని కూడా తోసినట్లు తెలుస్తోంది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు సీనియర్ ఆటగాళు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది.

# భారత 'ఎ' జట్టులోకి అశోక్ శర్మ



శ్రీలంకలో జరుగుతున్న ముక్కోణపు సిరీస్‌లో భారత 'ఎ' జట్టులోకి గుజరాత్ టైటాన్స్ పేసర్ అశోక్ శర్మ ఎంపికయ్యాడు. భుజం గాయంతో టోర్నీకి దూరమైన యుధ్వీర్ సింగ్ స్థానంలో బీసీసీఐ ఇతడిని ఎంపిక చేసింది. ఐపీఎల్ 2026లో గంటకు 154.2 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేసి అశోక్ శర్మ అందరి దృష్టిని ఆకర్షించాడు. జూన్ 17న అఫ్ఘానిస్థాన్ 'ఎ' జట్టుతో జరగబోయే కీలక మ్యాచులో ఇతడు బరిలోకి దిగే అవకాశం ఉంది. శ్రీలంకలో ముక్కోణపు సిరీస్ ఆడుతున్న భారత- జ ఏట్టులోకి కొత్త ప్లేయర్ చేరనున్నాడు. ఈ మేరకు గాయపడిన యధ్వీర్ సింగ్ స్థానంలో గుజరాత్ టైటాన్స్ పేసర్ అశోక్ శర్మ ను బీసీసీఐ ఎంపిక చేసింది. దీంతో అతడు తక్షణమే శ్రీలంకకు బయలుదేరి వెళ్లనున్నాడు. ఇప్పటికే ఈ ట్రై సిరీస్‌లో మూడు మ్యాచులలో రెండు ఓటములతో భారత్-ఏ ఫైనల్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. ఇలాంటి సమయంలో అశోక్ శర్మ చేరిక జట్టుగా బలంగా మారుతుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇటీవల ముగిసిన ఐపీఎల్ 2026 సీజన్ వ్యూయర్‌షిప్‌లో సరికొత్త చరిత్ర సృష్టించింది. టీవీ, డిజిటల్ వేదికలపై కలిపి ఏకంగా 120 కోట్ల మంది ఈ లీగ్‌ను వీక్షించినట్లు అధికారిక ప్రసారకర్త 'జియో హాట్‌స్టార్' వెల్లడించింది.

ఆర్‌సీబీ వరుసగా రెండోసారి టైటిల్ గెలిచిన గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌ను రికార్డు స్థాయిలో 40 కోట్ల మంది వీక్షించారు. డిజిటల్ వేదికలపై ప్రాంతీయ భాషల కంటెంట్ వాటా ఏకంగా 33% పెరిగింది. ఇటీవల ముగిసిన ఐపీఎల్ 2026 సీజన్ వ్యూయర్‌షిప్‌లో సరికొత్త చరిత్ర సృష్టించింది. టీవీ, డిజిటల్ వేదికలపై కలిపి ఏకంగా 120 కోట్ల మంది ఈ లీగ్‌ను వీక్షించినట్లు అధికారిక ప్రసారకర్త 'జియో హాట్‌స్టార్' వెల్లడించింది. ఆర్‌సీబీ వరుసగా రెండోసారి టైటిల్ గెలిచిన గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌ను రికార్డు స్థాయిలో 40 కోట్ల మంది వీక్షించారు. డిజిటల్ వేదికలపై ప్రాంతీయ భాషల కంటెంట్ వాటా ఏకంగా 33% పెరిగింది. ఇటీవల ముగిసిన ఐపీఎల్ 2026 సీజన్ వ్యూయర్‌షిప్‌లో సరికొత్త చరిత్ర సృష్టించింది.

# న్యూజిలాండ్‌తో డ్రా చేసుకున్న ఇరాన్

- **ఈజిప్ట్‌తో 1-1తో డ్రా అయిన బెల్జియం**
- **సౌదీ అరేబియా, ఉరుగ్వే మ్యాచ్ డ్రా**



ఫిఫా వరల్డ్‌కప్ 2026లో తొలి మ్యాచ్‌ల నుంచే అనూహ్య ఫలితాలు నమోదవుతున్నాయి. సోమవారం మూడు మ్యాచ్‌లు జరగ్గా, అన్నీ కూడా డ్రానే అయ్యాయి. అయితే ఈ మెగా టోర్నీకి ముందు రాజకీయ వివాదాలు, నిరసనలతో వార్తల్లో నిలిచిన ఇరాన్ జట్టు, మైదానంలోనూ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంది. ప్రపంచకప్‌లో అట్టడుగు ర్యాంక్‌లో ఉన్న న్యూజిలాండ్‌తో ఇరాన్ 2-2తో డ్రా కావడంతో నాకౌట్ అవకాశాలకు తొలి మ్యాచ్‌లోనే ఎదురుదెబ్బ తగిలింది. మరోవైపు బెల్జియం, ఉరుగ్వే వంటి జట్లు కూడా తమ తొలి మ్యాచ్‌ల్లో విజయం సాధించలేకపోయాయి. లాస్ ఏంజెలెస్‌లో జరిగిన గ్రూప్-జి మ్యాచ్‌లో ఇరాన్ రెండుసార్లు వెనుకబడినా పోరాడి 2-2తో డ్రా చేసుకుంది. మ్యాచ్ ఏడో నిమిషంలోనే న్యూజిలాండ్ ఆధిక్యంలోకి వెళ్లింది. క్రిస్ వుడ్ ఇచ్చిన పాస్‌ను ఎలిజా జస్ట్ అద్భుతంగా గోల్‌గా మలిచాడు. ఆరంభ షాక్ నుంచి కోలుకున్న ఇరాన్ ఎటాక్ పెంచింది. స్టార్ ఫార్వర్డ్ మెహదీ తారెమీ చేసిన ప్రయత్నం పోస్టును తాకి బయటకు వెళ్లింది. చివరకు 32వ నిమిషంలో రామిన్ రెజాయియాన్ సమం చేశాడు. అయితే ఆ తర్వాత మరోసారి ఎలిజా జస్ట్ గోల్ చేసి న్యూజిలాండ్‌కు ఆధిక్యం అందించాడు. ఇరాన్ ఓటమి దిశగా సాగుతున్న సమయంలో మహమ్మద్ మొహేబీ 64వ నిమిషంలో హెడ్డర్‌తో గోల్ చేసి స్కోరును 2-2గా మార్చాడు. చివరి అరగంటపాటు ఇరాన్ ఎటాక్స్ చేసినా విజయం అందుకోలేకపోయింది. దీంతో ప్రపంచకప్ నాకౌట్ దశకు తొలిసారి చేరాలన్న ఇరాన్ ఆశలకు తొలి మ్యాచ్‌లోనే గట్టి దెబ్బ తగిలింది. ఇరాన్ మ్యాచ్‌కు ముందు, తర్వాత రాజకీయ ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. ఇరాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వందలాది మంది నిరసనకారులు స్టేడియం వెలుపల ఆందోళనలు నిర్వహించారు. ఆ జట్టు ప్రజలకు ప్రాతినిధ్యం వహించడం లేదని వారు ఆరోపించారు.

# శ్రీలంక ఆటగాళ్లే హద్దులు దాటారు..

## వైభవ్‌కు అండగా నిలిచిన తిలక్ వర్మ

టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నాడు. ముక్కోణపు వన్డే సిరీస్‌లో భాగంగా శ్రీలంకతో ఏతో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ సహనం కోల్పోయి ప్రత్యర్థి ఆటగాళ్లతో గొడవకు దిగిన సంగతి తెలిసిందే. ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో భారత్-ఏ సూపర్ ఓవర్‌లో ఓటమిపాలైంది. సూపర్ ఓవర్ ముగిసిన అనంతరం బయటకు వెళ్లే సమయంలో వైభవ్ సూర్యవంశీని శ్రీలంక ఆటగాళ్లు ఏదో అనగా.. అతను వారిపైకి దూసుకెళ్లాడు. ఓ ఆటగాడిని తన చేతులతో నెట్టేసాడు. అంపైర్లు, శ్రీలంక వికెట్ కీపర్ జోక్యం చేసుకొని ఇద్దర్ని విడదీసారు. ఈ ఘటన నేపథ్యంలో వైభవ్ సూర్యవంశీపై ఐసీసీ చర్యలు తీసుకునే అవకాశం ఉంది. మరోవైపు 15 ఏళ్ల వయసులోనే సహనం కోల్పోయి ప్రత్యర్థి ఆటగాళ్లతో గొడవపడిన వైభవ్ సూర్యవంశీని మాజీ క్రికెటర్లు తప్పుబట్టారు. ఇలాంటి వాటికి దూరంగా ఉండి ఆటపై ఫోకస్ పెట్టాలని హితవు పలికారు. అయితే ఈ విమర్శల నేపథ్యంలో కొందరు ఆకతాయిలు.. వైభవ్ సూర్యవంశీకి అండగా ఫేక్ పోస్ట్‌లు క్రియేట్ చేసి వైరల్ చేశారు. భారత్-ఏ కెప్టెన్ తిలక్ వర్మ అండగా నిలిచినట్లు ఓ ఫేక్ వార్త సృష్టించారు. ఈ మ్యాచ్ అనంతరం బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడుతూ తిలక్ వర్మ.. వైభవ్ సూర్యవంశీకి అండగా నిలిచాడనేది ఆ వార్త. ఈ పోస్ట్ ప్రకారం.. 'మ్యాచ్ ఆసాంతం శ్రీలంక ఆటగాళ్లు మమ్మల్ని నిరంతరం దూషిస్తూనే ఉన్నారు.



చివరకు అంపైర్లు కూడా కొన్ని నిర్ణయాలు వారికి అనుకూలంగా తీసుకున్నారు. మేం వాటన్నింటినీ పట్టించుకోకుండా ఆటపై మాత్రమే ఫోకస్ పెట్టాం. కానీ, వైభవ్ డ్రెస్సింగ్ రూమ్‌కు తిరిగి వెళ్తున్న సమయంలో శ్రీలంక ఆటగాళ్లలో ఒకరు అనవసరంగా అతన్ని దూషించాడు. అది హద్దులు దాటడమే. దానికి వైభవ్ సూర్యవంశీ గట్టిగా బదులిచ్చాడు. అతను చేసింది సరైన పనే'అని తిలక్ వర్మ అన్నట్లుగా ఫేక్ పోస్ట్‌ను క్రియేట్ చేశారు. అయితే ఈ మ్యాచ్ అనంతరం తిలక్ వర్మ ఏ బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడలేదు. వైభవ్ సూర్యవంశీ గొడవ గురించి కూడా మాట్లాడలేదు. కానీ ఇది నిజమేనని పొరబడి కొందరు నెటిజన్లు ఈ పోస్ట్‌ను షేర్ చేస్తున్నారు. తిలక్ వర్మనే కాకుండా అతని చిన్న నాటి కోచ్ కూడా వైభవ్ సూర్యవంశీకి అండగా మాట్లాడినట్లు కూడా ఫేక్ పోస్ట్ క్రియేట్ చేశారు. 'నేను వైభవ్ సూర్యవంశీకి ఏడేళ్ల వయసు ఉన్నప్పటి నుంచి కోచింగ్ ఇస్తున్నాను. అతని ప్రవర్తన గురించి నాకు బాగా తెలుసు. అసలు ఏం జరిగిందో తెలుసుకోకుండానే ప్రజలు అతనిపై ఒక నిర్ణయానికి వచ్చేస్తున్నారు. నిన్న రాత్రి నేను వైభవ్‌తో మాట్లాడాను. మ్యాచ్ ఆసాంతం శ్రీలంక ఆటగాళ్లు తనను నిరంతరం దూషించారని, చివరికి తనపై వ్యక్తిగత వ్యాఖ్యలు కూడా చేశారని అతను నాతో చెప్పాడు. అతను చాలా సేపటి వరకు ప్రశాంతంగానే ఉన్నాడు, కానీ ఎవరికైనా ఒక పరిమితి ఉంటుంది. పదే పదే రెచ్చగొట్టడం వల్లే అతను అలా స్పందించాల్సి వచ్చింది. అతనిని విమర్శించే బదులు, మనం అతనికి అండగా నిలవాలి. అలాగే ఏదైనా ఒక నిర్ణయానికి వచ్చే ముందు పూర్తి విషయాన్ని అర్థం చేసుకోవాలి.'అని వైభవ్ సూర్యవంశీ చిన్ననాటి కోచ్ చెప్పినట్లు ఓ ఫేక్ పోస్ట్ క్రియేట్ చేశారు.

# విశ్వంభర విడుదల తేదీపై సందిగ్ధత

## అధికారికంగా ప్రకటించని మేకర్స్




మెగాస్టార్ చిరంజీవి హీరోగా తెరకెక్కుతున్న భారీ సోషియో–ఫాంటసీ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'విశ్వంభర' కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే సినిమా విడుదల తేదీ విషయంలో కొనసాగుతున్న అనిశ్చితి మెగా ఫ్యాన్స్‌ను తీవ్ర నిరాశకు గురి చేస్తోంది. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఈ చిత్రం ఎప్పుడు ప్రేక్షకుల ముందుకు వస్తుందనే అంశంపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. వశిష్ట దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌పై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. మెగాస్టార్‌ను మరోసారి ఫాంటసీ ప్రపంచంలో చూడబోతున్నామని అభిమానులు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. అయితే షూటింగ్ పూర్తయినప్పటికీ విడుదల తేదీపై ఇంకా స్పష్టత లేకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. మొదట ఈ చిత్రాన్ని జూలైలో విడుదల చేసే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరిగింది. ఆ తర్వాత ఆగస్టు రిలీజ్‌పై కూడా వార్తలు వినిపించాయి. కానీ చిత్ర నిర్మాణ సంస్థ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాకపోవడంతో ఆ వార్తలన్నీ కేవలం ఊహాగానాలు గానే మిగిలిపోయాయి. తాజా సినీ వర్గాల సమాచారం ప్రకారం, 'విశ్వంభర'ను ఈ ఏడాది దసరా కానుకగా విడుదల చేయాలనే ఆలోచనలో నిర్మాతలు ఉన్నట్లు తెలుస్తోంది. దసరా సీజన్‌కు భారీ చిత్రాలకు మంచి మార్కెట్ ఉండటంతో ఈ పండుగను లక్ష్యంగా పెట్టుకున్నారని టాక్ వినిపిస్తోంది.దీనికి ప్రధాన కారణం రాబోయే నెలల్లో టాలీవుడ్‌లో భారీ చిత్రాలు క్యూ కడుతుండడం. డిసెంబర్ నుంచి వరుస స్టార్ హీరోల సినిమాలు విడుదలకు సిద్ధమవుతున్నాయి. అలాగే 2027 సంక్రాంతి, సమ్మర్ సీజన్లు కూడా ఇప్పటికే పలు క్రేజీ ప్రాజెక్టులతో బుక్ అయ్యాయి. దీంతో 'విశ్వంభర'కు సరైన విడుదల తేదీ ఎంపిక చేయడం మేకర్స్‌కు సవాలుగా మారిందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

---------------



# సూర్యతో నెల్సన్ మూవీకి ప్లాన్

నటుడు సూర్య 50వ చిత్రానికి 'జైలర్' దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహిస్తారా? అనేది కోలీవుడ్‌లో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుతం నెల్సన్, రజనీకాంత్‌తో 'జైలర్ 2' పనుల్లో బిజీగా ఉన్నారు. అయితే 'సూర్య 50' కోసం వీరిద్దరూ కలిసి పని చేయనున్నట్లు సమాచారం. ఈ మైలురాయి చిత్రాన్ని ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తీయాలని ప్లాన్. ఈ ప్రాజెక్ట్‌ను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించే అవకాశం ఉందని, దీనికి అనిరుధ్ సంగీతం అందిస్తారని టాక్. నెల్సన్ కామెడీ స్టైల్‌కి, సూర్య ఎనర్జీ తోడైతే థియేటర్లలో నవ్వులే నవ్వులని ఫ్యాన్స్ అంచనా. నెల్సన్ ప్రస్తుతం 'జైలర్ 2' ప్రీ–ప్రొడక్షన్ పనుల్లో ఉన్నారు. దీంతో 'సూర్య 50' సెట్స్ పైకి వెళ్లేందుకు ఇంకా టైమ్ పడుతుంది. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. నెల్సన్–సూర్య కాంబో కుదిరితే తెలుగు, తమిళ ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొంటాయి.

# కల్కి సీక్వెల్‌లో ఆలియా భట్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, డైరెక్టర్ నాగ్ అశ్విన్ కాంబినేషన్‌లో వచ్చిన సైన్స్ ఫిక్షన్ వండర్ 'కల్కి 2898 ఏడి' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభంజనం సృష్టించిందో అందరికీ తెలిసిందే. పురాణాల నేపథ్యంతో తెరకెక్కిన ఈ విజువల్ వండర్‌కు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ వంటి దిగ్గజాల నటన ఈ సినిమాను నెక్ట్స్ లెవెల్‌కు తీసుకెళ్లింది. ప్రస్తుతం ఈ భారీ బ్లాక్‌బస్టర్ సీక్వెల్ 'కల్కి–2' కూడా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఈ క్రమంలోనే 'కల్కి' ఫ్రాంచైజీ నుంచి ఒక ఆసక్తికరమైన అప్‌డేట్ సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఈ సీక్వెల్‌లో బాలీవుడ్ స్టార్ బ్యూటీ ఆలియా భట్ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు సినీ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. గతంలో మొదటి భాగంలో నటించిన దీపికా పదుకొనె కొన్ని కారణాల వల్ల ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకున్న సంగతి తెలిసిందే. అయితే, ఆలియా భట్ దీపికా పోషించిన 'సుమతి' పాత్రను చేయడం లేదని తెలుస్తుంది. ఈ సినిమాలో వచ్చే ఒక పవర్‌ఫుల్ స్పెషల్ రోల్‌లో ఆమె కనిపించనున్నట్లు సమాచారం. మరింత షాకింగ్ విషయమేమిటంటే.. ఆలియా భట్ ఇప్పటికే తన పాత్రకు సంబంధించిన కొంతమేర షూటింగ్‌ను కూడా సైలెంట్‌గా పూర్తి చేసిందని టాక్. 'ఆర్ఆర్ఆర్' చిత్రంతో ఇప్పటికే తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైన ఆలియా.. ఇప్పుడు ఈ క్రేజీ సైన్స్ ఫిక్షన్ సీక్వెల్‌లో భాగం కావడం సినిమాపై అంచనాలను మరింత పెంచేస్తోంది. ఈ అలియా ఎంట్రీపై త్వరలోనే వైజయంతీ మూవీస్ టీమ్ నుండి అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

------

# 19న రానున్న మా ఇంటి బంగారం




'మా ఇంటి బంగారం' చిత్రంతో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతోంది నటి సమంత. ఆమె ప్రధాన పాత్రధారిగా నటించిన ఈ సినిమాని నందినీ రెడ్డి తెరకెక్కించిన సంగతి తెలిసిందే. రాజ్ నిడిమోరు, సమంత, హిమాంక్ దువ్వూరు నిర్మించారు. దిగంత్, గుల్షన్ దేవయ్య, గౌతమి తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ నెల 19న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం రాత్రి హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ వేడుకని నిర్వహించారు. దర్శకులు దేవా కట్టా, డీకే, రాహుల్ రవీంద్రన్, నిర్మాతలు డి.సురేశ్‌బాబు, వై రవిశంకర్, స్వప్న దత్ అతిథులుగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నటి సమంత మాట్లాడుతూ.. 'ఈ సినిమాతో కచ్చితంగా ఒకొక్కర్ని ప్రేమతో కొడతా. దీన్ని మేమంతా చాలా ప్రేమతో చేశాం. ఇప్పటి వరకు నటిగా నా కెరీర్ చాలా సాఫీగా సాగిపోయింది. కానీ, నటిగా, నిర్మాతగా ఉండటంలో ఉన్న కష్టమేంటన్నది నాలుగైదు రోజులుగా అర్థమవుతోంది. సమష్టి కృషి వల్లే ఈ చిత్రం సాధ్యమైంది. ఈ సినిమాలో నేను చాలా సహజంగా నటించానంటే దానికి ప్రధాన కారణం దీంట్లో ఉన్న సంభాషణలే. ఇందులో నేను చీరలో ్గ÷ట్లు చేశాను. చాలా కష్టంగా అనిపించింది. దీంట్లో యాక్షన్ సన్నివేశాలన్నీ అలరిస్తాయి. ఈ సినిమాలో ప్రతిఒక్కరూ అద్భుతంగా నటించారు' అన్నారు. 'నా జీవితంలో ఈ సినిమాకి పడినంత కష్టం ఏ చిత్రానికి పడలేదు. సమష్టి కృషితో దీన్ని ఆరు నెలల్లో పూర్తి చేయగలిగాం. సమంత, రాజ్ నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నానని నమ్ముతున్నా. ఈ నెల 19న మీకు నచ్చిన సామ్‌ని పది రెట్లు గొప్పగా తెరపై చూస్తారు' అన్నారు దర్శకురాలు నందినీ రెడ్డి. ఈ కార్యక్రమంలో చిన్మయి, దిగంత్, ఆనంద్, హిమాంక్, శ్రీలక్ష్మి, గవిరెడ్డి, పొనీ వర్మ తదితరులు పాల్గొన్నారు.

--------------

# 'బిచ్చగాడు' కంటే 'వంద దేవుళ్ళు' పెద్ద హిట్ కావాలి: నిహారిక కొణిదెల



"'బిచ్చగాడు' చిత్రం సాధించిన విజయం కంటే 'వంద దేవుళ్ళు' ఇంకా పెద్ద విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అంటూ నటి, నిర్మాత నిహారిక కొణిదెల ఆకాంక్షించారు. విజయ్ ఆంటోని హీరోగా నటించిన 'వంద దేవుళ్ళు' చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్ సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిహారిక, సినిమాపై తన అభిప్రాయాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా నిహారిక మాట్లాడుతూ.. "ఈ చిత్రాన్ని నేను ఇప్పటికే చూశాను. అమ్మలోనూ ఒక అమ్మాయి ఉంటుందనే పాయింట్‌ను దర్శకుడు శశి అద్భుతంగా చూపించారు. విజయ్ ఆంటోని గారు మంచి నటుడే కాకుండా గొప్ప వ్యక్తి. ఆయనతో మాట్లాడాక గౌరవం మరింత పెరిగింది. అమ్మను ప్రేమించే ప్రతిఒక్కరూ ఈ సినిమాను తప్పక చూడాలి" అని ప్రశంసించారు.హీరో విజయ్ ఆంటోని మాట్లాడుతూ.. "దర్శకుడు శశి ఈ కథ చెప్పినప్పుడు కన్నీళ్లు ఆపుకోలేకపోయాను. ఈ చిత్రంతో ఆయన నాకు మరో కొత్త జీవితాన్ని ఇచ్చారు," అని అన్నారు. దర్శకుడు శశి స్పందిస్తూ, "'బిచ్చగాడు' చిత్రానికి ఇది పూర్తి భిన్నంగా ఉంటుంది. అమ్మను దేవతలా చూస్తే అది 'బిచ్చగాడు' అయితే, అమ్మను ఒక సాధారణ మనిషిలా చూస్తే 'వంద దేవుళ్ళు'" అని వివరించారు.ఫాతిమా విజయ్ ఆంటోని సమర్పణలో, సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్‌పై రామంజనేయులు జవ్వాజీ నిర్మించిన ఈ చిత్రంలో స్వాసిక, అజయ్ ధీషన్, లిజోమోల్ జోస్ ముఖ్య పాత్రలు పోషించారు. ఈ చిత్రం జూన్ 19న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# వారణాసి బిజీలో మహేశ్‌బాబు

## సందీప్ వంగాతో మూవీపై అప్పుడే క్లారిటీ



సూపర్ స్టార్ మహేశ్ బాబు, సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో సినిమా రాబోతోందంటూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ప్రచారం జోరుగా సాగుతున్న సంగతి తెలిసిందే. ప్రముఖ నిర్మాణ సంస్థ ఏషియన్ సినిమాస్ బ్యానర్‌పై ఈ క్రేజీ ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళ్లనుందని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ నడుస్తోంది. మహేశ్ బాబు ప్రస్తుతం రాజమౌళితో చేస్తున్న 'వారణాసి', సందీప్ వంగా కమిట్ అయిన 'స్పిరిట్', 'యానిమల్ పార్క్' ప్రాజెక్టులు పూర్తయిన తర్వాత ఈ కాంబో సెట్ అయ్యే అవకాశం ఉందని అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్నారు. నిజానికి వీరిద్దరి కలయికలో సినిమా రావడం ఇదే మొదటి ఆలోచన కాదు. గతంలో ఏషియన్ సినిమాస్ నిర్మాణంలోనే మహేశ్, సందీప్ వంగా కలిసి 'డెవిల్' అనే సినిమా చేయాల్సి ఉంది. ఆ సమయంలో ఇద్దరికీ ఈ నిర్మాణ సంస్థ అడ్వాన్స్‌లు కూడా ఇచ్చినట్లు సమాచారం. కానీ కొన్ని అనివార్య కారణాల వల్ల ఆ ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చలేదు. అప్పటి నుంచి ఈ ఇద్దరి కాంబినేషన్ కోసం టాలీవుడ్ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ప్రస్తుతానికి ఈ సినిమాకు సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. మహేశ్ 'వారణాసి' చిత్రం ముగిసిన తర్వాతే ఈ ప్రాజెక్ట్‌పై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది. మరి నిజంగానే ఈ కాంబో సెట్ అవుతుందో లేదో చూడాలి.